నవతెలంగాణ
మెదక్
1
మంగళవారం | 07 జనవరి 2025 | www.navatelangana.com

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన జడ్జి ధనలక్ష్మి

నవతెలంగాణ-జోగిపేట



నవతెలంగాణ దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను జోగిపేట మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ధనలక్ష్మి సోమవారం ఆవిష్కరించారు. స్థానిక కోర్టు కార్యాలయంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజంలో పత్రికల పాత్ర ఎంతో గొప్పదని, మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. నవతెలంగాణ పత్రిక క్యాలెండర్ ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా ఉందన్నారు. ఈ సందర్భంగా 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీపి షంషీర్ బేగ్, సీనియర్ న్యాయవాదులు నారాయణరెడ్డి, హరి నారాయణ వర్మ అల్లే శ్రీకాంత్, వెంకట్ రామ్ రెడ్డి, లింగమయ్య, సార వెంకటేశం, నర్సింలు, మల్లేశం, వెంకటకృష్ణ, సాయి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి అండగా సీఎంఆర్‌ఎఫ్

నవతెలంగాణ-జహీరాబాద్



ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలస్తున్నదని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మండలంలోని ఖాసీంపూర్ గ్రామానికి చెందిన నర్సింహారెడ్డికి రూ.60,000, హుగ్గెల్లి గ్రామానికి చెందిన ఈరన్నకి రూ.22,000 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పార్టీ మండలాధ్యక్షులు తట్టు నారాయణ, మచ్చేందర్‌తో కలిసి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి, మండలాధ్యక్షుడికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, మాజీ ఎంపీటీసీ రాములు, మల్చేల్మా గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు ఆనందం, పిజి శంకర్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

సందర్శించిన మైనంపల్లి హన్మంత్‌రావు, 'కాట దంపతులు'

నవతెలంగాణ-రామచంద్రాపురం



తెల్లాపూర్ మున్సిపాల్టీ కొల్లూర్ గ్రామంలో కౌన్సిలర్ మయూరి రాజు గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడి పూజ సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వాములు వందలాదిగా తరలివచ్చి అయ్యప్ప స్వామి భజనలు, సంకీర్తనలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంత్ రావు, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ ఆయన సతీమణి సంగారెడ్డి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన జక్కిడి శివచరణ్ రెడ్డి జహీరాబాద్‌లో ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపి శుభాకాంక్షలు చెప్పారు.

బస్సు షెల్టర్లలోని ఆక్రమాణలను తొలగించాలి

నవతెలంగాణ-జహీరాబాద్



నాల్కల్ మండలంలోని ఆర్టీసీ సంస్థకు సంబంధించిన వివిధ బస్సు షెల్టర్లలో ఏర్పాటైన ఆక్రమాణలను వెంటనే తొలగించాలని ఆర్టీసీ డిఎం జాకీర్ హుస్సేన్ హద్నూర్ పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ.. బస్ షెల్టర్లలో చిన్న చిన్న వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలను నిర్వహించడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు జరుగుతున్నాయని.. వాటిని తక్షణమే తొలగించుకోవాలన్నారు. మూడ్రోజుల్లో తొలగించుకుంటే వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. జాకీర్ హుస్సేన్‌తో పాటు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని ఎన్‌రిచ్ పారిశ్రామికవాడలో గల ప్లాట్‌నెంబర్ 2 సర్వే నెంబర్ 81,84ల్లో ఉన్న అక్రమ నిర్మాణాలను మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సోమవారం కూల్చివేశారు. 'జోరుగా అక్రమ నిర్మాణాలు, పట్టించుకోని అధికారులు' అంటూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వెంకటయ్య చేసిన ఆరోపణలతో నవతెలంగాణ దినపత్రిలో సోమవారం వార్త ప్రచురితమైంది. దాంతో అధికారులు స్పందించి కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ.. వార్తకు స్పందించి అక్రమ నిర్మాణాలను కూల్చివేసినందుకు నవతెలంగాణ దిన పత్రిక సంస్థకు, టౌన్ ప్లానింగ్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ స్పందన

కరాటే లో 16 మెడల్స్ సాధించిన శాంతినికేతన్ స్కూల్



నవతెలంగాణ -నంగునూరు

ఈ నెల 5న హన్మకొండ జిల్లా పరకాలలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో నంగునూరు శాంతినికేతన్ స్కూల్ నుండి 5 బంగారు, 5 వెండి మరియు 6 కాంస్య పతకాలు సాధించారు. చిల్డ్రన్ కప్ ఈవెంట్ లో సాధించిన పతకాలు, ప్రశంసా పత్రాలు, మెడల్స్ సోమవారం మండల విద్యాశాఖాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి విద్యార్థులకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే ఆత్మ రక్షణతో పాటు శారీరక దారిడ్యానికి ఎంతో అవసరమని అన్నారు. ఇటీవల కాలంలో మహిళలపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో బాలికలు కరాటే నేర్చుకోవడం ఎంతో ముఖ్యం అన్నారు. విద్యార్థులు కరాటేలో మెడల్స్ సాధించేందుకు కృషిచేసిన కరాటే ఉపాధ్యాయులను పాఠశాల యజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మోర అంజయ్య, కరెస్పాండంట్ మోర లావణ్య, కరాటే టీచర్స్ భూక్యా అనిత, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సేంద్రీయ ఎరువులతో వ్యవసాయం సాగించాలి



నవతెలంగాణ - కొండపాక

సేంద్రీయ ఎరువులతో వ్యవసాయం చేయడంతో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని దేశ్ పాండే ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు కొండపాక మండలం విశ్వనాథ పల్లి గ్రామంలో దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు పంటల నిర్వహణపై పలు సూచనలు చేశారు. పంట అవశేషాలు వాటి నిర్వహణ,బయోచర్ తయారీ దాని ప్రయోజనాలను వివరించారు. వర్మీ బెడ్ తయారీ బొటానికల్స్ ప్రాముఖ్యతను వివరించారు. గ్రీన్ ఎరువు వలన కలిగే ఉపయోగాలు తెలిపారు.అలాగే ఉత్తమ రైతుగా కోడెల మల్లేశం ను గుర్తించి ఆయనకు సర్టిఫికెట్ అందజేసే సత్కరించారు . ఈ కార్యక్రమంలో దేశ్పాండే ఫౌండేషన్ సిద్దిపేట ఫీల్డ్ ఫెసిలిటేటర్ లు టి. దర్గయ్య, డి. రవి,సి ఎచ్ .నరేందర్,ఎం.నవీన్ కుమార్ తదితరులున్నారు.

డిల్లీలో జరిగే శిక్షణా తరగతులకు శేరిపల్లి ఉపాధ్యాయుడు ఎంపిక



నవతెలంగాణ-నార్సింగి : సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్ న్యూ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి 28 వరకు జరిగే "ఓరియంటేషన్ కోర్స్ ఇన్ లైన్ విత్ ఎన్‌ఈపీ 2020" శిక్షణ కార్యక్రమానికి తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా 10 ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. అందులో మెదక్ జిల్లా నుంచి మండల పరిధిలోని శేరిపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ఉపాధ్యాయుడు తౌడబోయిన తిరుపతి ఒక్కరే ఎంపిక అయ్యారని, ఇది అందరికీ గర్వ కారణమని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు తన, పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తరపున తిరుపతికి అభినందనలు తెలిపారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

నవతెలంగాణ-జహీరాబాద్



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుజాన్ చక్రవర్తి అన్నారు. పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో ఖిజర్ యఫై గోల్డ్ కప్ క్రికెట్ పోటీల్లో భాగంగా రెండోరోజైన సోమవారం లీగ్ మ్యాచులు జరిగాయి. ఈ పోటీలకు ఝరాసంగం మండల ఆర్ డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ సృజన్ చక్రవర్తి, స్థానిక కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుభాష్ రాథోడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంతచక్కటి టోర్నీ నిర్వహించి.. దేశం నలుమూలల నుంచి క్రీడాకారులను పరిచయం చేసి.. స్థానిక యువకులకు క్రికెట్ పై మక్కువ పెరిగేవిధంగా ఖిజర్ యఫై చొరవ చూపడం అభినందనీయమన్నారు. రెండో రోజు ప్రథమ పోటీలో టిహెచ్‌ఆర్ సిద్దిపేట, మ్యాక్ బళ్లారి సీసీ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టీహెచ్‌ఆర్ జట్టు నిర్ణిత 20 ఓవర్లలో అలౌట్ కాగా.. బళ్లారి సీసీ 13 ఓవర్లలో 3 వికెట్ల నష్టనికి 140 పరుగులు చేసి విజయం సాధించింది. దాంతో బళ్లారి సీసీ టీం క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించింది. 35 బంతుల్లో 100 పరుగులు చేసిన ప్రతికొరెడ్డికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వేయి రూపాయలతో పాటు ట్రోఫీ అందజేశారు. రెండో పోటీలో రాయల్ కర్స్, నిజామాబాద్ జట్ల మధ్య జరిగిన పోరులో.. నిజామాబాద్ సీసీ 140 పరుగులు చేసింది. 141 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన రాయల్ కార్స్ 14.3 ఓవర్లలో 4 వికెట్ల నష్టనికి 141 పరుగులు చేసి విజయం సాధించడంతో.. క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించింది. రవితేజకు ముఖ్య అతిధి సృజన్ చక్రవర్తి చేతుల మీదుగా వేయి రూపాయల నగదు, ట్రాఫీతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ చైర్మన్ రాములు నేత, మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ గుప్త, అదం యఫై, అబుద్ యఫై, తహ యఫై, నిర్వాహక కమిటీ అధ్యక్షుడు సంతోష్ గుప్త, జ్యోతి పండల్, తుల సీదాస్ గుప్త, వ్యాఖ్యాతలు అబ్దుల్లా సిద్దిఖీ, మొహమ్మద్ షోయబ్, మొహమ్మద్ ఫెరోజ్, మీడియా ఇంచార్జ్ సయ్యద్ మహెబూబ్ అలీ, మోయిన్, రాకేష్‌తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమం సీఐటీయూతోనే సాధ్యం

- 'ఆల్ఫ్'లో గెలిస్తే మెరుగైన వేతన ఒప్పందం చేస్తాం
- ఆల్ఫ్ పరిశ్రమ ఎన్నికల గేట్ మీటింగ్‌లో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం

నవతెలంగాణ-జహీరాబాద్



రాష్ట్రంలోనే కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఘనత కేవలం సీఐటీయూకు మాత్రమే దక్కుతుందని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం అన్నారు. ఆల్ఫ్ పరిశ్రమ వద్ద సోమవారం జరిగిన గేట్ మీటింగ్‌కు ముఖ్య అతథిగా ఆయన పాల్గొని మాట్లాడు తూ.. నిరంతరం కార్మికుల సంక్షేమం కోసం, మెరుగైన వేతన ఒప్పందాలను చేస్తూ కార్మికుల కోసం పని చేస్తున్న సీఐటీయూను అల్ఫ్ పరిశ్రమలో భారీ మెజారిటీతో గెలిపించాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఆల్ఫ్‌లో కూడా మెరుగైన వేతన ఒప్పందం, రిటైర్ మెంట్ బెనిఫిట్, మంచి సౌకర్యాలు సాధిస్తామని, మెడికల్ కార్డుతో మెరుగైన చికిత్సకు కృషి చేస్తామన్నారు. క్యాంటీన్‌లో కూడా మెరుగైన భోజనం, డాక్టర్, అంబులెన్స్, తదితర సౌకర్యాలు సాధిస్తామన్నారు. కంపెనిలో ఇప్పటివరకు ఉన్న యూనియన్స్ కార్మికులను మోసం చేశాయన్నారు. 9న జరిగే ఎన్నికల్లో సీఐటీయూను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు, క్లస్టర్ కన్వీనర్ ఎస్. మహిపాల్, మహేంద్ర అండ్ మహేంద్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, మహీంద్రా ట్రాక్టర్ నాయకులు వంశి, సిఐఈ ప్రధాన కార్యదర్శి సందీప్ రెడ్డి, రాక్‌వూల్ ప్రధాన కార్యదర్శి నారాయణ, ఆల్ఫ్ ప్రధాన కార్యదర్శి రవి, వివిధ పరిశ్రమల నాయకులు ఇస్మాయిల్, రాములు, మధుకర్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నివారణపై అవగాహనా ర్యాలీ



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని బొంతపల్లి పారిశ్రామిక వాడాలో మండల యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో బొంతపల్లి కమాన్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు మత్తు పదార్థాల నివారణపై సోమవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ ఉమాదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని పలువురు వక్తలతో కలిసి మాట్లాడారు. యువత మద్యం, గంజాయి, డ్రగ్స్, గుట్కా వంటి చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలని జానపద కళాకారుల గీతాలతో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు, జనచైతన్య కళాసంస్థ అధ్యక్షులు వి.ఎం.ఎల్లయ్య, మంద భాస్కర్ రెడ్డి, చెన్నంశెట్టి ఉదయ్‌కుమార్, సరెడ్డిగారి బిక్షపతి రెడ్డి, కళాకారులు రవి, శ్రీకాంత్, కృష్ణ పాండు,యువజన నాయకులు, ప్రసాద్, విష్ణువర్ధన్, సుదర్శన్, యం.రమేష్, రవి,బొంతపల్లి నూతన హమాలీ సంఘం నాయకులు, కృష్ణ, శ్రీకాంత్, దాసు, ఏడుకొండలు, శేకర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతల పట్ల మొసలి కన్నీరు

నవతెలంగాణ-జహీరాబాద్



అన్నదాతల పట్ల కాంగ్రెస్ పార్టీ మొసలి కన్నీరు కారుస్తున్నదని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం అన్నారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు రైతులకు ఎకరాకు రైతుభరోసా పేరుతో రూ.15000లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పి.. అధికారంలోకి వచ్చాక ఏడాది గడిచినా ఇవ్వలేకపోయిందన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం కాకుండా మాట తప్పుతూ రూ.15000 బదులుగా రూ.12,000లు ఇస్తామని చెప్పడంపూర్తిగా రైతులకు ద్రోహం చేయడమే అన్నారు. అలాగే రుణమాఫీ కూడా చెప్పిన ప్రకారం రైతులందరికీ చేయలేదన్నారు. రైతు భరోసా కోసం దరఖాస్తులు పెట్టుకోవాలని చెప్పడం కూడా మోసపురిత కుట్ర అన్నారు. కేవలం రైతుల సంఖ్యను కుదించడానికే ఇదో కొత్తనాటకం అని.. ఇప్పటికే ఏడాదికాలంగా రైతులకు పెట్టుబడి సహాయం ఇవ్వనే లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఏడాది కాలం ఇవ్వాల్సిన రైతు భరోసా బకాయలను వెంటనే చెల్లిస్తూ రైతులకు ఏడాదికి రూ.15000 చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులకు మద్దతుగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

కాలంతోపాటు ప్రవర్తనలో మార్పు రావాలి

నవతెలంగాణ-జహీరాబాద్



కాలంతోపాటు మనిషి ప్రవర్తనలో మార్పులు రావడం ఎంతో అవసరమని ఎస్ఐ కాశీనాథ్ అన్నారు. పట్టణంలోని అనుభవ మంటపంలో లింగాయత్ సమాజ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ముఖ్యఅతిథిగా పాల్గొని ఎస్ఐ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనిషి జీవితంలో కాలక్రమేణా ఎన్నో మార్పులు సంభవిస్తుంటా యని.. మార్పులన్నీ మంచి వైపు పయనిస్తే ఆ మనిషి జీవితం రూపురేఖలే మారిపోతాయన్నారు. గురు బసవేశ్వ రుడు కూడా తన తత్వంలో అదే బోధించాడన్నారు. ఈ కార్యక్రమంలో లింగాయత్ సమాజ అధ్యక్షులు రాజశేఖర్ శెట్కర్, ప్రధాన కార్యదర్శి సుభాష్ రేకుల్గి, మడపతి బసవంరాజ్, అశోక్ బ శెట్టి, శివరాజ్ షాపూర్, సంగప్ప, చంద్రశేఖర్ ఉలగడ్డి, బసవరాజ్, హెచ్‌ఎస్ ప్రకాష్, అరుణ్ సిద్దాపురం లింగాయత్ సమాజ్ బాంధవులు పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీ అనుమతులు రద్దు చేయాలి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



ఇథనాల్ కంపెనీ అనుమతులను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తిప్పారం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బెజ్జంకి మండలం గుగ్గిళ్ళ, పోతారం గ్రామాల పరిధిలో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేయాలని సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని బెజ్జంకి మండలం గుగ్గిళ్ళ, పోతారం గ్రామాల శివారులో నిర్మిస్తున్న ఇథనాల్ కంపెని వలన చుట్టూ 10 గ్రామాల పరిధిలో భూసారం దెబ్బతిని పంటలు పండక ఎడారిగా మారే ప్రమాదముదన్నారు. ఈ కంపెనీ నుండి వెలువడే విషవాయువుల వలన ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ప్రకృతి ద్వంసం అయి కాలుష్యం బారిన పడి ప్రజల ఆరోగ్యాలకు, ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. తరతరాలుగా గ్రామాల్లో ఉన్న ప్రజలు ఇక గ్రామాలలో ఉండే పరిస్థితి ఉండదన్నారు. భూగర్భజలాలు అడుగంటిపోయి త్రాగునీరు, సాగునీరు పంటలపై ప్రభావం పడి ప్రజలు జీవించలేని పరిస్థితులు ఏర్పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కంపెనీ పరిధిలోని గ్రామాల ప్రజలు కంపెనీ నిర్మాణం చేపట్టవద్దని నిరసనలు తెలియజేస్తున్నా కంపనీ యాజమాన్యం పట్టించుకోకుండా పనులను కొనసాగిస్తుందని, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ఇథనాల్ కంపనీ అనుమతులు రద్దు చేయాలన్నారు.లేని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంఘ ఎల్లయ్య, బొమ్మిడి సాయి కృష్ణ పాల్గొన్నారు.

మానవ మనుగడ కోసం పశు సంపద పెంచాలి

నవతెలంగాణ-కల్హేర్



మానవ మనుగడకు పశువుల పాలు చాలా ముఖ్యమని.. కాబట్టి పశుసంపద పెంచాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. కల్హేర్ మండలంలోని భూపాల్‌రెడ్డి స్వగ్రామమైన ఖానాపూర్(కె)లో జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని భూపాల్‌రెడ్డి పరిశీలించి మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నాణ్యమైన పాలు దొరకకడం లేదన్నారు. దాంతో అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. అందుకే ప్రతి రైతు పంటతో పాటు.. ఒక పాడి పశువును పెంచుకోవాలన్నారు. పశువుల ద్వారా పాల ఉత్పత్తితోపాటు.. వాటి పేడ ఎరువుగా కూడా వాడుకునే ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ గీతా,గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కారెడ్డి, వి.ఏ.జగదీష్, ఓస్ నారా యణ, గోపాల మిత్రలు ఏస్.సంతోష్, జి.శ్రీనివాస్. జి.సాయిలు, ఏ. సాయిలు, మల్లేశం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్

సమ్మెకు కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-సంగారెడ్డి



సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి.. వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు కేవీపీఎస్ ఆధ్వర్యంలో సంఘీభావం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. విద్యాశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు సుమారు 20 వేల మంది గత 31 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం మాత్రం పట్టీపట్టనట్టుగా వ్యవహరి స్తున్నదన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులపట్ల నిర్లక్ష్య వైఖరి వీడి.. వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 20 ఏళ్ల నుంచి పనిచేస్తు న్నారని.. కాబట్టి వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ చేసేవరకు పే స్కేల్ ఇవ్వాలని.. ప్రమాద బీమా రూ.10 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షలు, పదవి విరమణ సమయంలో రూ.25 లక్షలు ఇవ్వాలనే వారి డిమాండ్లు న్యాయమైనవే అన్నారు. ఉద్యోగులంతా ఐక్యంగా పోరాడితేనే డిమాండ్లు నెరవేర్తాయన్నారు ఉద్యోగుల పోరాటానికి కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు, శ్రీశైలం, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ జిల్లా సహాయ కార్యద ర్శులు ప్రవీణ్, రాజు జిల్లా కమిటీ సభ్యులు నరేష్, సుధాకర్, శ్రీకాంత్, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణం, సీఐటీయూ జిల్లా నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచకుంటే సమ్మెకు సిద్ధం

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి

నవతెలంగాణ-సంగారెడ్డి



మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో రవీందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, ఎన్ఎమ్ఆర్, ఫిక్స్ డ్ పే, తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. రెండో పీఆర్సీలో కనీస వేతనం రూ.26,000లుగా నిర్ణయించాలన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్లుగా రూ.21,000 వేతనం అమలు చేయాలని, కేటగిరీల వారిగా వేతనాలు ఇవ్వాలన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేసి ఈఎస్ఐ పీఎఫ్‌లలో జరుగుతున్న అవకతవకలను నివారించాలన్నారు. వారాంతపు సెలవులను లేబర్ డిపార్ట్మెంట్ ప్రతిపాదించిన జాతీయ సెలవులన్నింటిని కార్మికులందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కొత్త కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు అమలు చేసి క్రమం తప్పకుండా ప్రతీనెల ఇవ్వాలన్నారు. వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి వారసులకే ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ యూనియన్ నాయకులు రాజు, కృష్ణ, సంగమేశ్వర్, ఆంజనేయులు, రవి, జనార్ధన్, గోవర్ధన్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక జోగినాథ ఆలయం వద్ద ఉన్న పేదలకు జోగిపేట మున్సిపల్ కమిషనర్ తిరుపతి, లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శిలు డాక్టర్ కే.అనంతరెడ్డి, ఆకుల రాంబాబు, జోగిపేట అధ్యక్షులు అల్లే శ్రీకాంత్‌లు దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం చలికాలంలో పేద ప్రజలను గుర్తించి దుప్పట్లను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. జోగిపేట పరిసర ప్రాంతాల్లో క్లబ్బు పక్షాన అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ మంచి పేరు తెచ్చుకుంటు న్నారన్నారు. సేవా కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగించడం పట్ల క్లబ్బు సభ్యులను అభినందించారు. భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు కోశాధికారి గడ్డమీది సంతోష్, సభ్యులు పి. సంతోష్, ఎం.రాజు, ఎం. మల్లేశం, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా.. పార్లమెంట్‌లో బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించిన తీరుకు నిరసనగా సోమవారం సంగారెడ్డిలో బీజేపీ కార్యాలయాన్ని మాల మహానాడు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మల్లేశం నాయకత్వంలో పెద్దఎత్తున మాల సంఘాల నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. బీజేపీ మొండివైఖరి నశించాలన్నారు. ప్రధానమంత్రి మోడీ తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బి. జనార్ధన్, రవీందర్, గోపాల్ విజయరావ్,అనంతయ్య, పురుషోత్తం, విశ్వనాథం ఆకాష్, దిలిపకుమార్, కర్ణాకర్ అనంతరం, ధనరాజ్, ఉదయ్, సదానందం, కరుణాకర్, మారుతి, బీమ్ సేన ధనరాజ్, ప్రజా సంఘాల జేఏసీ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బాక్స్ క్రికెట్ సెంటర్‌ను ప్రారంభించిన చైర్‌పర్సన్



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని బాక్స్ క్రికెట్ సెంటర్‌ను మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ సోమవారం ప్రారంభించారు. తూప్రాన్ పట్టణానికి చెందిన శివారెడ్డి తనయుడు కాశిరెడ్డి (బ్రదర్స్) ప్రారంభించిన బాక్స్ క్రికెట్ కేంద్రాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకట్ రెడ్డి సిఐ రంగాకృష్ణ ఎస్సై శివానందం మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ కౌన్సిలర్లు వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు.

రైతు నేస్తంకు హజరు కావాలి

మండల వ్యవసాయ అధికారిణి స్రవంతి

నవతెలంగాణ-మనోహరాబాద్



రైతు నేస్తం కార్యక్రమాన్ని మండల కేంద్రంలో రైతు వేదికలో మంగళవారం ఉదయం పది గంటల నుంచి ఉంటుందని మండలంలోని రైతులు అధిక సంఖ్యలో హజరుకావాలని మనోహరాబాద్ మండల వ్యవసాయ అధికారిణి స్రవంతి సూచించారు. సోమవారం స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ రైతులు వ్యవసాయ పరంగా ఉన్న సమస్యలపై రైతు నేస్తం కార్యక్రమంలో బాగంగా విడియో కాన్ఫరెన్ ఉంటుందని తెలిపారు. ఇందులో ముఖ్యంగా మొక్క జొన్న సాగులో రైతులు పలు సూచనలను చేయనున్నట్టు తెలిపారు. నేడు స్థానిక రైతు వేదికలో నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమానికి మండలంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విడికాన్ఫరెన్స్‌లో ఇచ్చే సూచనలను పాటించి అధిక దిగుబడులను పొందాలని మండల వ్యవసాయ అధికారిణి స్రవంతి పేర్కొన్నారు.

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖ న్యాయవాది సంగన్న, బంజారా సేవాలాల్ సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ చౌహాన్ జన్మదిన వేడుకలను పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పటోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని.. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ దారం శంకర్ సెట్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు తహేర్, రాజేష్ చౌహాన్ కౌన్సిలర్,పండరి రెడ్డి, పండరీనాథ్ పాటిల్,మాజీ ఎంపీటీసీ, నర్సింలు,దీపక్ రెడ్డి యువ నాయకులు, ఆకాశ్ పాటిల్ మానూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,బండారి సాయిలు,శ్రీనివాస్ నాయక్, వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సంగారెడ్డి జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గెజిటెడ్ అధికారులు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలని గెజిటెడ్ అధికారులను కోరారు. ఈ కార్యక్ర మంలో అధ్యక్ష కార్యదర్శులు, డా"వైద్యనాథ్, డా"సంతోష్ కుమార్, సహాధ్యక్షులు బలరాం, ఉపాధ్యక్షులు శ్రీవాణి, పర్వతాలు, సాయిబాబా, ఐనేష్, సహాయ కార్యదర్శి రాజారెడ్డి, పబ్లిసిటీ కార్యదర్శి సురేష్, ఈసీ మెంబర్లు హలావత్ అంజ్య, వినయ్ కుమార్, తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

కల్హేర్ మండల పరిధిలోని మాసాన్ పల్లికి చెందిన మాయికోటి సిద్దప్పకు రూ.32000, నిజాంపేట్ మండల గ్రామ నాయకులు సాయిలు రూ.41000 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఖేడ్‌లోని ఆయన నివాసంలో సోమవారం అందజేశారు. అనంతరం సత్యం సేట్ తండ్రి మరణించినందున పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. మాజీ ఎంపీటీసీ లింగారెడ్డి, రథకిషన్ సెట్, రమేష్ చౌహాన్, రఘుపతి రెడ్డి, నర్సింలు మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-కల్హేర్

నిజాంపేట్ మండలంలోని నాగధర్ గ్రామానికి చెందిన గడ్డమీది సత్యా గౌడ్ ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి సోమవారం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ అడివప్ప, నాయకులు రాజు, మోహన్‌సాగర్, విట్టల్ గౌడ్, నాగగౌడ్, మల్లేశం, అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

11 మందిపై కేసు నమోదు

నవతెలంగాణ-న్యాల్‌కల్

నమ్మదగిన సమాచారం మేరకు మండల పరిధిలోని మరియంపూర్ గ్రామంలో పేకాట స్థావరాలపై హద్నూర్ పోలీసులు సోమవారం దాడి జరిపారు. పేకాట ఆడుతున్న 11 మందిని పట్టుకుని.. వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ చల్ల రాజశేఖర్ తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో పేకాట ఆడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ



నవతెలంగాణ-మనూర్

మండల కేంద్రంలోని మనూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాజీ ఎంపీటీసీ రవీందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం సభ్యులు సోమవారం పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారికి పాఠశాల సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు రాజకుమార్, సభ్యులు సుకుమార్, మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై ఎంపీడీఓ పర్యవేక్షణ



నవతెలంగాణ-మనూర్

పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎంపీడీఓ మహేష్ రావు సోమవారం పర్యవేక్షించారు. నాగలిగిద్దా మండలంలోని కారాసగుత్తి, రేఖ్యానాయక్‌తాండా, గంగారాం, కిషన్ నాయక్‌తాండా తదితర గ్రామ పంచాయతీల్లో పర్యవేక్షణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గోపాల్ రెడ్డి, ఆయా గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

మాస్టర్స్ అథెంటిక్స్‌లో కోలరాజుకు అవార్డు



నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని కొత్తూరు(బి) ఏఈఓ కోల రాజుకు ఒలింపిక్స్‌లో అవార్డు లభించడం ఎంతో అభినందనీయం ఏడీఏ బిక్షపతి అన్నారు. హైదారాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పది కిలోమీటర్లు, ఐదు కిలోమీటరు పరుగు పందెంలో జహీరాబాద్ మండలం కొత్తూరు బి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి కోలా రాజు మొదటి స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఏడీఏ బిక్షపతి మాట్లాడుతూ.. జహీరాబాద్ ప్రాంతానికి వ్యవసాయశాఖకు కోల రాజు మంచిపేరు తెచ్చారన్నారు. విధి నిర్వహణలో ఎంతో ఒత్తిడి ఉన్నప్పటికీ కష్టపడి విజయం సాధించి జహీరాబాద్ వ్యవసాయ కార్యాలయానికి పేరు తీసుకురావడం ఎంతో అభినందనీయమన్నారు.

ముంగి చౌరస్తాలో వాహన తనిఖీ

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని ముంగి చౌరస్తాలో హద్నూర్ ఎస్సై చల్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం ముమ్మర వాహన తని ఖీ చేపట్టారు. వాహనదా రులు లైసెన్స్ కలిగి ఉన్నారా లేదా.. బైక్ నడుపుతున్న వారు హెల్మెట్లు ధరిస్తున్నారా లేదా సరైన ధ్రువపత్రాలు కలిగి ఉన్నారా అని పరిశీ లించారు. నిబంధనలు పాటించని వారికి జరిమానా విధిం చారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ మాట్లాడు తూ.. రోడ్డు భద్రతా నియమాలు పాటిం చాలని వాహన దారులకు సూచించారు. ఈ తనిఖీల్లో పోలీసులు సేవాలాల్, మైనోద్దీన్ ఉన్నారు.

108 వాహనంలో ప్రసవం..



నవతెలంగాణ-కల్హేర్

పురిటినొప్పులతో బాధపడుతున్న ఓ మహిళను 108 అత్యవసర అంబులెన్స్ వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా.. నొప్పులు ఎక్కువై మార్గమధ్యంలోనే పండింటి బిడ్డకు జన్మనిచ్చింది. డెలివరీ కండక్ట్ చేసి సురక్షితంగా బిడ్డను కుటుంబ సభ్యులకు అప్పగించినట్టు ఈఎంటి ప్రవీణ్, పైలట్ అశోక్ తెలిపారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. సిర్గాపూర్ మండలంలోని వంగ్దళ్ గ్రామానికి చెందిన సిహెచ్ నాగరాణి పురిటి నొప్పులతో బాధడ డంతో.. వెంటనే 108 నెంబర్ సమాచారం అందించారు. 108 ఉన్నత సిబ్బంది హుటాహుటినా చేరుకుని.. నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో నొప్పులు ఎక్కువ అయ్యాయి. దాంతో ఈఎంటి ప్రవీణ్ 108 అంబులెన్స్ వాహనంలోనే డెలివరీ కండక్ట్ చేశారు. నాగరాణి మొదటి కాన్పులోనే మూడు కిలోల పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. నార్మల్ డెలివరీ కండక్ట్ చేసినందుకు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ 108 సిబ్బంది ఈఎంటి ప్రవీణ్ కు, పైలట్ అశోక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బీఆర్ఎస్ శ్రేణుల నిరసనలు

నవతెలంగాణ-వట్‌పల్లి

కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో ఆందోల్ నియో జకవర్గం మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆదేశాలతో మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శివాజీరావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్‌గౌడ్ మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో అధికారం చిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. రైతు భరోసా పేరుతో రైతుల పెట్టుబడిని ఎగ్గొట్టిందన్నారు.ఎన్నికల ముం దు రూ.15000 చెల్లిస్తామని నమ్మబలికి.. నేడు రైతును నట్టేట ముంచిందన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

నవతెలంగాణ-జోగిపేట

కాంగ్రెస్ నాయకులు నాడు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఓబీసీ మోర్చా అందోల్ నియోజకవర్గం ఇంచార్జ్ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రభా కర్ గౌడ్, నాయకులు జగన్నాథం, ప్రభాత్ కుమార్, ఆంజనేయులు, వినోద్ పాల్గొన్నారు.

అధికారులకు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- కలెక్టర్ క్రాంతి వల్లూరు
- ప్రజావాణికి 85 దరఖాస్తులు



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా అధికారులు విధులు నిర్వహించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి 85 మంది సమస్యల పరిష్కారం కోసం అర్జీలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలకు సకాలంలో న్యాయం పొందేందుకు ఈ కార్యక్రమం మంచి వేదికగా మారిందన్నారు. అర్జీలు అన్నింటినీ తక్షణమే పరిష్కరించి సంబంధిత అధికారులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రధాన సమస్యలపై అధికారులు దృష్టి సారించి.. పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ డిఆర్ఓ పద్మజ రాణి ఆర్డీవో రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రిలోని సమస్యలను నా దృష్టికి తీసుకురండి

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మీటింగ్‌లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నవతెలంగాణ నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి సూచించారు. ఏరియా ఆసుపత్రి డెవలప్మెంట్ సొసైటీ సోమవారం నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ.. ఆసుపత్రిలోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే.. తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఇక్కడ ఏ అవసరమున్నా.. వెంటనే తీర్చడానికి వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సిద్ధంగా ఉన్నారన్నారు. మంచి వైద్యాన్ని ఇక్కడే అందించాలని.. ఒకవేళ ఇంకా మంచి వైద్యం కావాలని వైద్యులు అనుకున్నప్పుడు మాత్రమే ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయాలన్నారు. అప్పటివరకు ఈ ఆసుపత్రుల్లోనే నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా హాస్పిటల్ వైద్య సిబ్బందిలతో కలిసి కేక్ కట్ చేశారు.

అక్షయ క్యాంటీన్ ప్రారంభం..

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సునీత స్వామి దాస్ ఏర్పాటు చేసిన అక్షయ క్యాంటీన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళలను లక్షాధికారులను చేయాలనే ఉద్దేశంతో ఈ పథకం తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో అశోక్ చక్రవర్తి, హాస్పిటల్ సుపరింటెండెంట్ జి.రమేష్, మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, మున్సి పల్ వైస్‌చైర్మెన్ శంకర్‌సెట్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, వివేకానంద కౌన్సిలర్, తహేర్ మండలాధ్యక్షులు, పండరి రెడ్డి ముంతాజ్‌సెట్,మాజీఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పూర్తి పారదర్శకతతో లబ్ధిదారుల ఎంపిక



నవతెలంగాణ-పటాన్‌చెరు

నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రవేశపెట్టారని, పూర్తి పారదర్శకతతో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో.. హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఇందిరమ్మ నమూనా గృహ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత స్థలం కలిగి ఉన్న నిరుపేదలకు ఇల్లు నిర్మించుకునేందుకు ఐదు లక్షల సాయం అందిం చనున్నట్లు తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటింటి సర్వే ప్రక్రియ కొనసా గుతోందన్నారు. మూడు విడతల్లో లబ్ధిదారుడికి నిధులు మంజూరు అవుతాయన్నారు. అర్హులైన ప్రతిఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ చలపతిరావు, ఎంపీడీవో యాదగిరి, డీఈ రవీందర్, ఏఈ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ యాదగిరి యాద వ్, విజిలెన్స్ కమిటీ సభ్యులుచంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న నీలం మధు



నవతెలంగాణ-పటాన్‌చెరు

మండలంలోని పోచారం గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ జాతరలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.. జాతరలు, ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తా యన్నారు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావ రణం నెలకొనడంతో పాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలి సి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో భిక్షపతి,కిష్టయ్య, నాగ భూషణం, మల్లేష్, సత్తయ్య దేవరాజ్, రవి, భద్రయ్య నవీ న్, మధు, ప్రవీణ్, జాతర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలి



నవతెలంగాణ-గుమ్మడిదల

స్వామి వివేకానంద స్ఫూర్తితో నేటితరం యువత ముందుకు సాగాలని.. మైత్రి ఫౌండేషన్ చైర్మెన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ సూచించారు. స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని గుమ్మడిదల గ్రామంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు వివేకానంద మైత్రి ఫౌండేషన్, ఏబీవీపీ సంయుక్త నాయకుల ఆధ్వర్యంలో వివేకానంద జీవిత చరిత్ర పై సోమవారం వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అతిచిన్న వయస్సు నుంచే ప్రపంచ దేశాలకు భారత దేశ గొప్పతనాన్ని చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానందా అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో నేటితరం యువత ముందుకు సాగాల న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, మైత్రీ ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయకుమార్, సభ్యులు నవీనసాగర్, శ్రీకాంత్, ఏబీవీపీ రాష్ట్ర మీడియా కో-కన్వీనర్ ఉదయ్‌సాగర్, మణికంఠ, శివ, మణి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కారించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏవో పరమేష్‌కి వినతి



నవతెలంగాణ-సంగారెడ్డి

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏవో పరమేష్‌కి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ.. సుమారు 18 ఏండ్ల నుంచి 19,600 మంది సమగ్ర శిక్షా ఉద్యోగులు పాఠశాల విద్య మెరుగు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గతంలో సమ్మె చేసినప్పుడు ఆనాటి పీసీసీ అధ్యక్షులు.. నేటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాము అధికారంలోకి వస్తే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది దాటుతున్నా పరిష్కరించడం లేదన్నారు. కేజీబీవీ, యుఆర్ఎస్ పాఠశాల సిబ్బంది సమ్మెలో ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించి.. 10 లక్షల ఆరోగ్య జీవిత బీమా కల్పించాలన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యా పరిరక్షణకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ నాయకులు, హరీష్, లక్ష్మీ ప్రసన్న, అర్చన, కవిత తదితరులు పాల్గొన్నారు.

పొలాల మధ్యలో గ్యాస్ ప్లాంట్ సరికాదు



నవతెలంగాణ-కోహిర్

మండలంలోని మద్రి గ్రామంలో పొలాల మధ్య టొరెంట్ గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేయడం సరికాదని సదరు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం టొరెంట్ గ్యాస్ యజమాన్యం, పోలీసులు మద్రికి వచ్చి బలవంతంగా టొరెంట్ గ్యాస్ వేసే ప్రయత్నం చేయగా గ్రామస్తులు అడ్డుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పచ్చని పొలాల మధ్య ఈ ప్లాంట్ ఏర్పాటు చేయనీయబోమని.. తమ గ్రామం నుంచి గ్యాస్ కనెక్షన్ పైప్ లైన్ తీసుకెళ్లొద్దని స్పష్టం చేశారు. గ్రామస్తులు ఏకతాటిపైకి వచ్చి.. పెద్ద ఎత్తున ఆందోళన చేయడంతో టొరెంట్ గ్యాస్ యాజమాన్యం, పోలీసులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రభుత్వానికి చెడ్డ పేరు

అధికారులపై ఎంపీ సురేష్ షెట్కార్ ఆగ్రహం



నవతెలంగాణ-జహీరాబాద్

అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని ఎంపీ సురేష్ షెట్కార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సెట్విన్ కార్పొరేషన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డితో కలిసి తన క్యాంపు కార్యాలయంలో పార్లమెంటు నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్అండ్‌బి పంచాయతీరాజ్ అధికారుల నిర్లక్ష్యంతో రోడ్లు గుంతలమయంగా మారి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికే ప్రభుత్వంలోని వివిధ శాఖలకు నిధులు మంజూరైనప్పటికీ ఆ పనులు ఎక్కడ కూడా ప్రారంభించకపోవడంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అనంతరం ఏ ఏ నియోజకవర్గంలో ఏ ఏ శాఖలకు ఎన్ని నిధులు వచ్చాయి.. ఎన్ని పనులను ప్రారంభించారు.. ప్రారంభించిన పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదన్న ఆరోపణలు ముమ్మరంగా ఉన్నాయన్నారు. జహీరా బాద్ పట్టణంలో కోట్ల నిధులతో చేపడుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని సంబంధిత శాఖ అధికారులపై ఆగ్రహ వ్యక్తం చేశారు. గతంలో నిధులు లేవని పనులు నిలిపివేశామని చెప్పిన అధికారులు.. నిధులు మంజూరైన ప్పటికీ పనుల్లో నాణ్యత లేకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. అధికారుల పని విధానంలో మార్పు రావాలని హెచ్చరించారు. సమీక్షా సమావేశం ఉన్నదని ముందస్తుగా తెలియపరచినప్పటికీ కేవలం డి స్థాయి అధికారులు హాజరుకావడంలో అంతర్యం ఏమిటన్నారు. జహీరాబాద్ ఆర్అండ్‌బి శాఖ పంచాయతీరాజ్ శాఖ మున్సిపల్ ఆర్డబ్ల్యూఎస్ శాఖల పని విధానంలో మార్పు తీసుకురావాలని.. సంబంధిత శాఖ అధికారులకు హెచ్చరించారు. త్వరలోనే జిల్లా కలెక్టర్‌తో కలిసి సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫార్మేషన్ రోడ్డుకు శంకుస్థాపన



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని కాంజీపూర్ వయా వెంకటేశ్వర దేవాలయం దగ్గర నుంచి.. నారాయణఖేడ్ ఆర్టీసీ బస్సు డిపో, డీఎస్పీ కార్యాలయం నిజాంపేట్ రోడ్డును కలిపే బైపాస్ రోడ్డుకు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నారాయణఖేడ్ పట్టణాన్ని అభివృద్ధి చేయడం కోసం లింక్ రోడ్లను కలిపి ఔటర్ రింగ్ రోడ్ చేస్తామన్నారు. ఈ రోడ్డు నిర్మాణంతో నారాయణఖేడ్ పట్టణంలో చాలావరకు ట్రాఫిక్ సమస్య తీరుతుందన్నారు. రోడ్ల అభివృద్ధి జరిగితే పట్టణంలో రియల్ ఎస్టేట్ పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రజలకు కూడా ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం సులభతరం అవుతుందన్నారు. నారాయణఖేడ్ పట్టణంలో కొద్ది రోజుల క్రితమే టీయుఐఎఫ్డిసి ద్వారా రూ.20 కోట్లతో డ్రైనేజీ కాలువలు, సీసీరోడ్ల నిర్మాణ కోసం శంకుస్థాపన చేసి పనులు కూడా ప్రారంభించారన్నారు. ఈ రోడ్డు కోసం భూమిని ఇచ్చినందుకు రైతులకు, ఈ ప్రాంత ప్రజలకు నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. నారాయణఖేడ్ మున్సిపల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా తీర్చి దిద్దుతామన్నారు. అనంతరం భూమిని ఇచ్చిన రైతులను శాలువాతో ఎమ్మెల్యే సన్మానించారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ స్వరూప షెట్కర్, మున్సిపల్ వైస్ చైర్మెన్ దారం శంకర్ సెట్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, హనుమాండ్లు, రాజేష్ చౌహాన్, రామకృష్ణ, వివేకానంద, సద్దాం, సయ్యద్, నర్సింలు, తాహెర్ మండలాధ్యక్షులు, రమేష్ చౌహాన్,పండరి రెడ్డి, ముంతాజ్ సెట్, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు, ప్రభుత్వానికి వారధి నవతెలంగాణ





నవతెలంగాణ-చౌటకూర్

ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నవతెలంగాణ దిన పత్రిక పనిచేస్తున్నదని తహసీల్దార్, పుల్కల్ ఎస్ఐతో పాటు పలువురు కొనియాడారు. నవతెలంగాణ దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహసీల్దార్ కిరణ్ కుమార్ తహసీల్దార్ కార్యాలయంలో, ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి గా ఉండేది పత్రిక అన్నారు. పగలు రాత్రి అని తేడా లేకుండా పనిచేయడం విలేకరులతోనే సాధ్యమన్నారు. అదేవిధంగా పుల్కల్ ఎంపీడీవో ఆనంద్ మేరీ, ఎంఈఓ శంకర్ మాట్లాడుతూ.. ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించేది పత్రికలే అన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తూ.. ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు వద్దకు చేరవేస్తూ నవతెలంగాణ దినపత్రిక ముందుకుసాగుతున్నదన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్ఐ రాజు, పీఆర్ఆర్ ట్రస్ట్ చైర్మెన్ పార్శాల రాంరెడ్డి, మాజీ సర్పంచ్ వీరమణి మొగులయ్య, ఆయుర్వేదిక్ ఫార్మాసిస్టు నర్సయ్య, పశు వైద్యశాల సిబ్బంది, అదేవిధంగా పుల్కల్ తహసిల్దార్ కృష్ణ, ఆర్ఐ దావూద్, రెవెన్యూ సిబ్బంది, పీఆర్ఏఈ శశి కుమార్, ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్, పోలీస్ సిబ్బంది, నాయకులు, అధికారులు, పత్రిక డివిజన్ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్, ఉమ్మడి పుల్కల్ మండల్ రిపోర్టర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ



నవతెలంగాణ-సంగారెడ్డి

ఎల్ఐసి ఆఫీసర్స్ అసోసియేషన్ ఫౌండేషన్ డే సందర్భంగా సంగారెడ్డిలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా శాఖ క్లాస్ -1 ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు పోతిరెడ్డిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రిని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ డివిజన్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుల్లూరి ప్రకాష్ మాట్లాడుతూ.. అసోసియేషన్ ఫౌండేషన్ డే సందర్భంగా ప్రతీయేడు ఒక సేవా కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. ఎల్ఐసి బ్రాంచి మేనేజర్ మారుతిరావు మాట్లాడుతూ.. సేవకు మారు పేరుగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అందరికి అందుబాటులో ఉంటూ ఆదుకుంటున్నదన్నారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్ మాట్లాడుతూ.. ఎల్ఐసి ఆఫీసర్స్ ఎంతో సేవా సంకల్పంతో పాఠశాల ఈ స్పోర్ట్స్ సామాగ్రిని అందజేస్తున్న ందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజ ర్ సతీష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గీత, వ్యాయామ ఉపాధ్యా యులు పాండు, జ్యోతిర్మయి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

గొల్లగూడెంలో పాడి పాలపోటీలు..



నవతెలంగాణ-సంగారెడ్డి

గొల్లగూడెం గ్రామంలో పాడి పాల పోటీలు.. దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ పోటీలో దాదాపు 15 మంది రైతులు పాల్గొ న్నారు. అధిక పాల దిగుబడి వచ్చిన ముగ్గురు రైతులకు బహుమ తులు అందజేశా రు. రైతులను ప్రోత్సహించడానికి క్యాల్షియం టానిక్.. దూడల ప్రదర్శ నలో పాల్గొన్న దూడలకు నట్టల నివా రణ మందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మండల పశువైద్యాధికారి డాక్టర్ యామిని, గోపాలమిత్ర సూపర్వైజర్ అర్జునయ్య, ఎంపి మజీద్, మాజీ కౌన్సిలర్ లాడే మనీలా పాల్గొన్నారు. పాల పోటీ ల్లో మొదటి బహుమతి మాణిక్యం రెండో బహుమతి నరసింహులు మూడో బహుమతి సత్యనారా యణ గెలుచుకున్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రోహిత్ రావు



నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సోమవారం నవ తెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలు సమాజానికి పనికివచ్చే విధంగా వార్త కథనాలు రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రభాత రావు, రమేష్ రెడ్డి, దేమే యాదగిరి, మెదక్ మల్లేష్, నవతెలంగాణ రిపోర్టర్లు, బండారి చంద్రయ్య, బసన్న పల్లి మల్లేష్, సాయి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో పైరవీలకు చోటు లేదు

మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

పోలీసులు నిర్వహించే ప్రజావాణిలో ఇలాంటి పైరవీలకు అవకాశం లేదని ఉదయ్ కుమారు రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయం కోసం వచ్చిన వారిని ఇబ్బందులు పెట్టకుండా జిల్లాలోని పోలీసు అధికారులు అందరూ వెంట వెంటనే సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పోలీసులు ప్రజల సేవ కోసం ఉన్నారని వారికి సహకరించాలని ఆయన కోరారు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్‌ల ఎస్ఐ సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు

ప్రజావాణి దరఖాస్తులపై అలసత్వం వహిస్తే సహించేది లేదు.



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్

ప్రజావాణి దరఖాస్తులపై అలసత్వం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య డిఆర్‌డిఓ పిడి శ్రీనివాసరావు, డిపిఆర్ఓ రామచంద్రరాజు సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ సమస్యలతో వచ్చే ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. పింఛన్ల కొరకు-03, భూ సమస్యల- 20, ఇందిరమ్మ ఇండ్ల కొరకు-11, ఇతర సమస్యలు-27 ఉన్నాయన్నారు. వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి, పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, అలాగే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో యూనస్, ఇతర శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

మాజీ మంత్రి హరీష్‌రావ్‌ను కలిసి మండల నాయకులు

నవతెలంగాణ-మనోహరాబాద్



పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని ఎవరు అధైర్యపడవద్దని బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావ్ హామీ ఇచ్చారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ర్యాకల శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన నాయకులు హైదరాబాద్‌లోని మాజీ మంత్రి హరీష్‌రావ్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు పార్టీ మారినందున ఇక్కడ మండల పార్టీ అధ్యక్షులు లేకుండా పోయారని వెంటనే తమరి ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుని ఎన్నిక చేపట్టాలని కోరినట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేయాల్సిన భాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కూచారం గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి నరేష్‌ముదిరాజ్, నాయకులు కత్తుల వెంకటేష్, పంజా భిక్షపతి, వర్గంటి రాహుల్‌రెడ్డి, శివ, జాహంగీర్, సుధాకర్, బండారు భిక్షపతి, బండి నరెందర్‌గౌడ్, వెంకటేష్‌యాదవ్, సలీం తదితరులు ఉన్నారు.

అనాధశ్రమంలో పండ్లు పంపిణి

నవతెలంగాణ-శివ్వంపేట



ప్రపంచ వృద్ధ ఆనాధల దినోత్సవం సందర్భంగా సోమవారం గిరిజన సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షులు సూర్యం చౌహన్ తన కుటుంబసభ్యులతో కలిసి మండలంలోని మగ్దుంపూర్ బేతని సంరక్షణాలయంలో అనాధ చిన్నారులకు, వృద్ధులకు బిస్కెట్స్, బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు. అంతకు ముందు చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి వృద్ధులకు తినిపించారు. ఈ సందర్భంగా సూర్యం చౌహన్ మాట్లాడుతూ అనాధ చిన్నారులకు, వృద్దులకు మేమున్నామనే భరోసా కల్పించడం కోసమే తనవంతు చిన్నపాటి సహకారం అందిస్తున్నానని తెలిపారు. ఆనాధల కోసం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతానన్నారు. వృద్దులకు సేవలందించిన సూర్యం చౌహన్ కుటుంబసభ్యులను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆశ్రమ నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు సాజీ వర్గీస్, ఇంచార్జి కర్మల్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా మల్లేష్



నవతెలంగాణ-పాపన్నపేట

బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా ఉపాధ్యక్షులుగా పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన నీరుడి మల్లేష్ ముదిరాజ్ నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర బీసీ సంక్షేమ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి స్వరూప ముక్తా బాయ్ మెదక్ మండల అధ్యక్షులు అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శి మోహన చారి తలారి సంతోష్ రాంచందర్ పెంటయ్య తదితరులు పాలొన్నారు.

వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలి

డీఈఓ మాధవి

నవతెలంగాణ-వెల్దుర్తి



విద్యార్థులు పట్టుదలతో ఇష్టంతో ప్రణాళిక బద్ధంగా చదివి వచ్చే వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని మెదక్ జిల్లా ఇంటర్ విద్యాధికారి మాధవి విద్యార్థులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను తరగతి గదులను పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వచ్చే వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళిక బద్ధంగా ఇష్టంతో కష్టపడి చదివి పరీక్షలు బాగా రాసి ఫస్ట్ క్లాసులో ఉత్తీర్ణులు కావాలన్నారు. అనంతరం అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేశారు. వచ్చే వార్షిక పరీక్ష లో విద్యార్థులు అధిక శాతం పాస్ అయ్యే విధంగా కృషి చేయాలని సూచించారు. ఏ.బీ.సీ. గ్రూపులుగా చేసి వారి వారి సామర్థ్యాల అనుగుణంగా ప్రశ్నలు జవాబులు తయారు చేసి చదువుకునే విధంగా చూడాలని అధ్యాపకులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం డి. ఐ. ఈ. ఓ. మాధవి నీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు వారి సిబ్బందితో కలిసి శాలములతో సన్మానించారు.

ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని ఆదుకుంటా

ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని ఆపదలో ఆదుకుంటానని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.సోమవారం మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ లెంక కిష్టయ్య కుటుంబాన్ని, గాజిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డ్ సభ్యుడు గడ్డం కిష్టయ్య అతని భార్య మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని,సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన చిన్నారి హర్షిత మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని, పోచమ్మ రాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడి కుటుంబాలను పరామర్శించి,ఆ కుటుంబాలను ఓదార్చారు.బూరుగుపల్లి గ్రామానికి చెందిన చెవ్వ సిద్దయ్య పక్షవాతంతో మంచానికి పరిమితం కావడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన అధ్యక్షుడు పరశురామ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిట్యాల శ్రీనివాస్, మంజుల సిద్ధగిరి గౌడ్,మెుండి పద్మారావు, పోశెట్టి, డాక్టర్ రాములు, మండల యూత్ ప్రెసిడెంట్ రిజ్వాన్ ప్రశాంత్, శ్రీనివాస్ గౌడ్, స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్

ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డిలు

నవతెలంగాణ-నర్సాపూర్

ప్రజా పాలన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా సరైన సమయంలో అమలు చేయకుండా రైతులను మరోసారి మోసం చేసిందని. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేయడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఎమ్మెల్యే సునీత రెడ్డితోపాటు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తా వరకు సాగి చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు మానవహారంగా ఏర్పడి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆరు గ్యారెంటీల డిక్లరేషన్ కాపీని గ్యారంటీ కార్డులను శవయాత్ర నిర్వహించి గొయ్యి తీసి బొంద పెట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులూ సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 15 రైతు భరోసా ఇస్తామని ప్రస్తుతం రైతు భరోసా రూ.12 వేలు ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలు కూడా పూర్తిగా అమలు చేయలేదని అసమర్థత ప్రభుత్వమని ఆమె మండిపడ్డారు. అంతేకాకుండా ప్రజలను మోసం చేసి లేనిపోని హామీలతో గద్దెనెక్కి కూర్చున్న రేవంత్ రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే సమయం దగ్గరలోనే ఉందని రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే



అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నహిముద్దీన్, రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి, చంద్ర గౌడ్, సత్యం గౌడ్, మన్సూర్ , మాజీ జెడ్పిటిసి బాబ్యా నాయక్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మండల అధ్యక్షుడు భోగా శేఖర్, రమణ గౌడ్, సారా రామ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచులు, కర్ణాకర్, సామ్య నాయక్, సేనాధిపతి, నడిపి లావణ్య రవి, జితేందర్ రెడ్డి, నాయకులు పంబల్ల బిక్షపతి, రింగుల ప్రసాద్, బిక్షపతి గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

రైతాంగానికి అండగా దుబ్బాక శాసనసభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక మండలం హబ్షీపూర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలం నుంచి తాజా మాజీ జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, మండల నాయకులు పాల్గొన్నారు. అనంతరం మండల



కేంద్రంలో తాజా మాజీ జెడ్పీటీసీ బాబు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని మండి పడ్డారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ రైతు బంధు పథకం అని, దానిలో కోత పెట్టడం సరికాదన్నారు. ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం నిలుపుకొని రైతులకు ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు బంధును అంద జేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ఇచ్చిన బూటకపు హామీలు నమ్మిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గద్దె నెక్కించారని, గెలిచిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి హామీలన్నీ మర్చిపోయి రైతాంగాన్ని మోసం చేయడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ అని, ప్రత్యేక రాష్ట్రాన్ని పోరాడి సాధించుకున్న పార్టీ అని, రైతు ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మలిచి ఇచ్చిన హామీలన్నీ అమలు అయ్యేంత వరకు ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గొండా స్వామి, పార్టీ పెద్ద తాండా అధ్యక్షుడు బాషా నాయక్, జప్తి శివునూర్ అధ్యక్షుడు యాదగిరి, మాజీ ఉప సర్పంచ్ యోగి, నాయకులు జగన్ మోహన్ రెడ్డి, ఓం ప్రకాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇష్టంతో చదవి ఉన్నత శిఖరాలకు చేరాలి

జిల్లా గ్రంథాలయ శాఖ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి



విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా గ్రంథాలయ శాఖ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధి మానేపల్లి ఉన్నత పాఠశాలలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డితో కలిసి జిల్లా గ్రంథాలయ శాఖ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. క్లాస్‌రూమ్‌లో విద్యార్థులతో మాట్లాడారు. పాఠాలు బాగా అర్థమవుతున్నాయా, మధ్యాహ్నం భోజనం బాగుంటుందా అని అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు మెస్‌చార్జీలు పెంచడం జరిగిందన్నారు. దానికి అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అక్కడే ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులకు లైబ్రరీలో దొరికే పుస్తకాలు ఈ పాఠశాలలో లేవని వాటిని పాఠశాలకు అందించేందుకు కృషి చేయాలని ఆమె దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించి దాతలు ద్వారా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానన్నారు. అనంతరం గ్రామ చావడి వద్ద జిల్లా గ్రంథాలయ శాఖ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి లబ్ధి దారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, సుధాకర్ గౌడ్, పోతిరెడ్డి శ్రీనివాస్ వెల్దుర్తి పట్టణ అధ్యక్షుడు ఏ మల్లేష్ శేఖర్ గౌడ్ నంబూరు గుప్త పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నవీన్ డిమాండ్

నవతెలంగాణ-మెదక్



ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా అధ్యక్షులు నవీన్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు..అనంతరం సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె వద్దకు వెళ్లి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నవీన్ , అజయ్ కుమార్‌లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అనేక రంగాలలో కేజీబీవీ ఇతర జిల్లా, మండల స్థాయి టెక్నికల్ వర్కర్లు, అనేక రంగాలలో కాంట్రాక్టు పద్ధతి కింద పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి స్పెషల్ ఆఫీసర్లు, కాంట్రాక్టు రెసిడెంట్ టీచర్లు, బోధినేతర సిబ్బంది, అకౌంటెంట్‌లు, జిల్లా , మండల స్థాయిలో డాటా ఎంట్రీ ఇలా అనేక రంగాలలో వెట్టి చాకిరి చేస్తున్నా కనీస పనికి కనీస వేతనం కూడా లేని పరిస్థితి నెలకొందన్నారు. ఉద్యోగులకు ఆరోగ్య భద్రత లేని పరిస్థితి ఉందన్నారు గతంలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం వారిని పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. విద్యారంగ సమస్యలు అనేకం ఉన్నా, వాటిని పరిష్కరించడంలో చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నారన్నారు. కావున వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేసి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా వారితో చర్చించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఉద్యోగుల అధ్యక్షులు రాజు తదితర ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.

108 వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యేలు

108 అంబులెన్స్ మండలానికి అవసరం

నవతెలంగాణ-నిజాంపేట



108 అంబులెన్స్ మండలానికి అత్యవసరమని, మండల ప్రజల కల నెరవేరిందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందర 108 వాహనాన్ని ప్రారంభించిన అనంతరం. ఆయన మాట్లాడుతూ పరిసర గ్రామాల ప్రజలకు 108 వాహనం అత్యవసరమని గుర్తించి వెంటనే అధికారులతో మాట్లాడి 108 వాహనాన్ని మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ వాహనం అందుబాటులో ఉండడంతో పేషెంట్లకు, గర్భిణీ స్త్రీలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గతంలో 108 అంబులెన్స్ అందుబాటులో లేక ప్రైవేటు అంబులెన్స్ తీసుకొని దావకానకు వెళ్లే పరిస్థితి ఉండేదని ఆ కష్టం ఇప్పుడు తీరిందన్నారు. ఈ కార్యక్రమంలో 108 జిల్లా మేనేజర్ అప్రోజ్, పైలట్ నవీన్, ఈఎం టి రమేష్, ఏఎన్ఎం అనురాధ, ఆశా వర్కర్ బండారి అనిత, కొమ్మాట బాలమణి, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, మండల అధ్యక్షుడు మారుతి, ఎంఎస్ఎస్ఓ మండల ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు నజీరుద్దీన్, నార్లాపూర్ మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ముత్యం రెడ్డి, సుప్రభాత రావు, రమేష్ రెడ్డి, దేమే యాదగిరి, అబ్బా రెడ్డి, నరసింహారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు రామచందర్, రమావత్ వినోద్, నాగరాజు, అజయ్, సూర రాములు గ్రామస్తులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-నార్సింగి

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంజూరు అయిన 108 వాహనాన్ని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరోగ్య కేంద్రం రికార్డులను, ల్యాబ్, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. ఆరోగ్య కేంద్ర సిబ్బంది గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లో జరుగుతున్న డెలివరీ ల సంఖ్య గురించి వాకబు చేయగా గతంలో జరిగేవని, ఇప్పుడు స్టాఫ్ నర్సులు లేనందు వల్ల జరగడం లేదని మండల వైద్య ఆరోగ్య అధికారి రేఖ, డాక్టర్ రవి కుమార్‌లు తెలిపారు. స్టాఫ్ నర్స్ లు కావాలని గతంలో కూడాపై అధికారులకు కోరామని తెలపగా ఎమ్మెల్యే తాను డీఎంఎచ్ఓతో మాట్లాడతానన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా వైద్యం అందించాలని, ఆసుపత్రి డాక్టర్లు స్థానికంగా ఉండి విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది రేణుక, శ్రీనివాస్, ఉమా రాణి, అభినాష్, లక్ష్మి, కృష్ణా, రంగాచార్య తదితరుల తో పాటు తాజా మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి, బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, మాజీ ఎంపీపీ సబితా రవీందర్, వైస్ ఎంపీపీ సుజాతా శంకర్, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేష్ గౌడ్, పెద్ద తాండా అధ్యక్షుడు బాషా నాయక్, ఫరీద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ ఉత్పత్తులను మెరుగుపరిచేందుకు చెక్ డ్యాంలు

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సువాసిని రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి : మండల పరిధి మానేపల్లి గ్రామ శివారులో వాగుపై సోమవారం నేహా గల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న చెక్ డాం నిర్మాణానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు గ్రామీణ ప్రాంతాల రైతులు వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందాలంటే నీటి సౌకర్యం ఎంతో అవసరమన్నారు. అందుకు అనుగుణంగా స్వచ్ఛంద సంస్థ వారు మన మండలంలో చెక్ డాములు నిర్మాణం చేపట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. మానేపల్లి ధర్మారం గ్రామాలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. వర్షపు నీరు వృధా పోకుండా చెక్ డ్యామ్ నిర్మాణానికి కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి తాజా మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి పోతిరెడ్డి శ్రీనివాస్ మాజీ మంగళపర్తి సర్పంచ్ రామకృష్ణ మానేపల్లి ఉపసర్పంచ్ లక్ష్మి శ్రీనివాస్ కుకునూరు వెంకటరెడ్డి ముక్తాభై తదితరులు పాల్గొన్నారు.

టీజియూఈఈయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరిగా రవీంద్రప్రసాద్



నవతెలంగాణ-మనోహరాబాద్ : తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా గుడాల రవీంద్రప్రసాద్‌ను రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఆయన తెలిపారు. తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ నాలుగవ రాష్ట్ర మహసభలు ఈ నెల 4, 5 తేదీలలో సిద్దిపేటలో జరిగాయి. అందులో మెదక్ జిల్లాకు చెందిన గుడాల రవీంద్రప్రసాద్‌ను రెండవ సారిరాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా తనపై నమ్మకంతో రెండవ సారి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర విద్యుత్ ఉద్యోగులకు, ఆర్టిజన్స్‌కు, అన్‌మాన్, ఫీస్‌రేట్, ఎస్‌పిఎం, బిల్ కలెక్టర్‌లకు అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థుల విజ్ఞాన యాత్రకు ఆర్థికసాయం



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని కొంతాన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహారయాత్ర వెళ్లేందుకు సోమవారం పీఏసీఎస్ చైర్మన్, కొంతాన్ పల్లికి చెందిన దాత చింతల వెంకట్రాంరెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. స్వంత డబ్బులు రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యతో పాటు విజ్ఞాన యాత్రలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అడిగిన వెంటనే కాదనకుండా ఆర్థికసాయం అందించిన వెంకట్రాంరెడ్డికి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, దుర్గారెడ్డి, లక్ష్మణ్ చారి, చాకలి శ్రీనివాస్,బొల్లారం శ్రీకాంత్,భాను ప్రకాష్, వడ్ల శ్రీనివాస్,సారా మోహన్ లాల్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా మల్లికార్జున స్వామి ఆలయ ఉత్సవాలు

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ పట్టణ సమీపంలో గల మరకత శ్రీ మల్లికార్జున స్వామి ఉత్సవాల్లో భాగంగా సోమవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి దేవిని లగ్నం, అగ్ని గుండాలు బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై దేవుని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సుల తో స్వామివారు కృపకు పాత్రులయ్యారు. పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త పైడి శ్రీధర్ గుప్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ యాదవ సంఘం సభ్యులు కౌన్సిలర్లు ఎర్ర గొల్ల లత రమేష్ యాదవ్, బుచ్చేష్ యాదవ్, ఆశన్న గారి దేవేందర్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, ఓంకార్ యాదవ్, శంకర్ యాదవ్, నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

పద్మాదేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలలో మండల నాయకులు

నవతెలంగాణ-శివ్వంపేట



బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. శివ్వంపేట మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ ఆధ్వర్యంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో జిల్లా ఎంపీపీల ఫోరం మాజీ అధ్యక్షులు, శివ్వంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, పార్టీ ప్రచారకార్యదర్శి బుద్దుల బిక్షపతి పాల్గొని పద్మాదేవేందర్ రెడ్డితో బర్త్ డే కేకు కట్ చేయించి, శాలువాలతో ఘనంగా సన్మానించి, బర్త్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమణ గౌడ్ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం ఆహర్నిశలు పాటుపడే పద్మాదేవేందర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు ఆయన అన్నారు.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి.

నవతెలంగాణ-పాపన్నపేట



ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామీజీ అన్నారు.సోమవారం మండల పరిధిలోని నాగ్సాన్ పల్లిలోని ఉమకేదారీశ్వర ఆలయంలో నిర్వహించిన మాస పూజలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ...నిత్యం భగవంతుని నామస్మరణతో శుభాలు కలుగుతాయని పేర్కొన్నారు. దైవారాధనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. అర్చకులు రాజశేఖర్ శర్మ, శ్యామ్ శర్మ రామశర్మ, ప్రభు లింగంఅప్ప, గ్రామస్తులు నర్సింలు గుప్త, ఇంద్రసేనా రెడ్డి, తదితరులున్నారు.

హెల్ప్ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన

నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "హార్ట్ ఫుల్ నెస్ ఎక్స్పీరియన్స్ లైఫ్ పొటెన్షియల్స్" ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక, బోధనేతర బృందం, హెల్ప్ టీం సభ్యులు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

చదువు, కళలు రెండూ ముఖ్యమే..

-విద్యా సాంస్కృతిక సంబరాలు అభినందనీయం
-ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక
విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృత కళలనూ నేర్పించాలని, జీవితంలో ఈ రెండూ ముఖ్యమే అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని రామలింగేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన "మండల స్థాయి విద్యాసాంస్కృతిక సంబరాల" కు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య తో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగాలు, కళలపై ఉపాధ్యాయులు ప్రోత్సాహించాలన్నారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సంకల్పించిన మండల విద్యాధికారి దోమకొండ అంజయ్యను, మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అభినందించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి టీచర్ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, జిల్లా విద్యాధికారి శ్రీనివాసరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ షేర్ల కైలాష్, అక్బర్ పేట భూంపల్లి మండల ప్రభుత్వ ఉపాధ్యాయులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించాలి

నవతెలంగాణ-కొండపాక



విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేలా బోధన సాగాలని కుకునూరు పల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. కుకునూరుపల్లి మండలం లోని తిప్పారం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను,కుకునూర్ పల్లి ప్రాథమిక పాఠశాలను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులు అన్ని అంశాల్లో ప్రావీణ్యం పొందేలా కృత్యాధార బోధన చేయాలన్నారు. గ్రంథాలయ పుస్తకాలను విద్యార్థులకు అందచేస్తూ ప్రతి రోజు చదివించాలన్నారు.ఇటీవల జరిగిన ఎఫ్ ఎల్ ఎన్, ఎఫ్ ఏ పరీక్ష ఫలితాలపై ఉపాధ్యాయులతో సమీక్షించారు. నాణ్యతతో మధ్యాహ్న భోజనాన్ని నిర్వహించాలని నిర్వాహకులకు తెలిపారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆర్వీఎంబీపీ క్రికెట్ టోర్నీ ప్రారంభం

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలోని నూతన మైదానంలో ఆర్వీఎంబీపీ ఆకాడమి అధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీని ఎస్ఐ క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సోమవారం ప్రారంభించారు. న్యాయవాది రఘువీర్, టోర్నీ నిర్వహకులు హాజరయ్యారు.

ఉద్యాన ఉత్సవ్‌కు తరలి వెళ్లిన రైతులు

నవతెలంగాణ-మర్కుక్



రాష్ట్రపతి నిలయం, బొల్లారం, సికింద్రాబాద్‌లో ఈ నెల 02వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఉద్యాన ఉత్సవ్ కార్యక్రమానికి ప్రత్యక్షంగా వీక్షించేందుకు మండలం నుంచి సోమవారం 25 మంది రైతులు తరలి వెళ్లినట్లు ఇంచార్జి మండల వ్యవసాయ అధికారి వసంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు ఉద్యాన పంటల ఎగ్జిబిషన్‌ను తిలకించి ఉద్యాన పంటల్లో వచ్చిన అధునాతన పద్ధతుల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఈవోలు విష్ణు వర్ధన్, రజినీకాంత్, మీనాక్షి, రైతులు జాలని బాలనర్సయ్య, జీవన్ రెడ్డి, నర్సింలు, ఎస్.వెంకటేశం, శివకుమార్ సింగ్,, తుల్జారాం సింగ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కరాటే పోటీల్లో సెయింట్ జోసెఫ్ ప్రతిభ

-03 బంగారు, 04 వెండి, 07 కాంస్య పథకాలు


నవతెలంగాణ-బెజ్జంకి



పరకాల పట్టణంలోని రాజీవ్ గాంధీ మెమోరీయల్ 33వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన జాతీయ కరాటే పోటీల్లో మండల పరిధిలోని బేగంపేట సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చారని సిస్టర్ షాలిని సోమవారం తెలిపారు.సెయింట్ జోసెఫ్ పాఠశాల నుంచి సుమారు 14 మంది విద్యార్థులు కరాటే పోటీల్లో పాల్గొనగా 03 బంగారు,04 వెండి,07 కాంస్య పథకాలు సాధించారని సిస్టర్ షాలిని తెలిపారు. కరాటే శిక్షణ ఉపాధ్యాయులు దేవులపల్లి శ్రీనివాస్, వైష్ణవి సారథ్యంలో కరాటే శిక్షణలో పథకాలు సాధించిన విద్యార్థులను బోధన సిబ్బంది అభినందించినట్టు షాలిని వెల్లడించారు.

మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ

నవతెలంగాణ-మర్కుక్



మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బీజేపీ మర్కుక్ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి, బీజేపీ నాయకులు సాయిరెడ్డి శంకర్ రెడ్డిల తండ్రి పోచంరెడ్డి ఇటీవల మృతి చెందాడు. సోమవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే , కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి వారిని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, మర్కుక్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు సాయిరెడ్డి జితేందర్ రెడ్డి, నాయకులు మహేశ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శంకర్ గుప్తా, రవి, సత్యం, బాబు, బిక్షపతి, డా.సత్యనారాయణ, శివ, తదితరులున్నారు

మోడల్ స్కూల్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ-నంగునూరు
నంగునూరు మండలం అక్కెనపల్లి మోడల్ స్కూల్ నందు 2025-26 విద్యాసంవత్సరానికి 6వ తరగతిలో గల 100 సీట్లకు, 7వతరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీ సీట్ల ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల అయిందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ యం.జానయ్య తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విలేకరులతో మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా ఫిబ్రవరి 28 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, బోనాఫైడ్, ఆధార్ కార్డు తీసుకుని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఏప్రిల్ 13వ తేదీన, ఉదయం 10గం॥లకు, 6వ తరగతి ప్రవేశ పరీక్ష, మధ్యాహ్నం 2గం.లకు, 7వ తరగతి నుంచి 10వ తరగతులలో గల ఖాళీ సీట్లకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. దరఖాస్తు ఫీజు జనరల్ విద్యార్థులకు రూ.200లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు రూ.125లు ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9553187848 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

బాధిత కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందజేత



నవతెలంగాణ-దుబ్బాక
దుబ్బాక 108 అంబులెన్స్ వాహన డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ మరణించిన కైరంకొండ లింగంకు జీవీకే ఈఎంహెచ్ఎస్ సంస్థ ద్వారా మంజూరైన రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్థన్, సిద్దిపేట జిల్లా ఈఎంఈ హరేరామకృష్ణలు కలిసి సోమవారం అందజేశారు. వారి వెంట 108 సిబ్బంది ఎల్లప్ప, నాగరాజు, ప్రభాకర్, స్వామి ఉన్నారు.

పాడి ఆవు మృత్యువాత



నవతెలంగాణ-కోహెడ
మండలంలోని గొట్లమిట్ట గ్రామానికి చెందిన కందుకూరి రాజు రైతు పాడిఆవు ఆదివారం పాముకాటుకు గురై మృత్యువాత పడిన సంఘటన చోటుచేసుకుంది. రైతు రాజు తెలిపిన వివరాల ప్రకారం తన వ్యవసాయ పొలం వద్ద ఆదివారం రాత్రి కట్టేసిన ఆవు ఉదయం వచ్చి చూసే సరికి పాముకాటుకు గురై మృత్యువాత చెందిందని బోరున విలపించాడు. సుమారు రూ.60వేల విలువ గల ఆవు మృత్యువాత చెందిందని, బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచ్ బొలుమల్ల చంద్రయ్య, గ్రామస్థులు కోరారు.

సీఈఐఆర్ టెక్నాలజీతో మొబైల్ స్వాధీనం

నవతెలంగాణ-రాయపోల్



పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీఈఐఆర్ టెక్నాలజీతో మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితుడికి అప్పగించడం జరిగిందని రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి తెలిపారు. సోమవారం రాయపోల్ పోలీస్ స్టేషన్‌లో బాధితుడికి మొబైల్ ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మక్ పల్లి గ్రామానికి చెందిన ఇప్ప దయాకర్ తన మొబైల్ ఫోన్ గత కొద్ది రోజుల క్రితం పోగొట్టుకున్నాడు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సీఈఐఆర్ అనే వెబ్సైట్లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశాడు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ ను స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి ఫోన్ అందజేయడం జరిగిందన్నారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాయపోల్ హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ డివిజన్‌తో చేర్యాల అస్తిత్వాన్ని కాపాడండి

- జేఏసీ చైర్మెన్ వకులాబరణం నర్సయ్య
- జేఏసీ ఆధ్వర్యంలో సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం వరకు కార్ ర్యాలీ
- ర్యాలీలో పార్టీలకతీతంగా భారీగా పాల్గొన్న నాలుగు మండలాల ప్రజలు





నవతెలంగాణ-చేర్యాల/ సిద్దిపేట కలెక్టరేట్
చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేసి ప్రాంత అస్తిత్వాన్ని కాపాడాలని, నియోజక వర్గ కేంద్రంగా ఉన్న చేర్యాల జిల్లాల పునర్విభజనలో ముక్కలుగా విడిపోయి అస్తిత్వాన్ని కోల్పోయిందని అఖిలపక్ష జేఏసీ చైర్మెన్ వకులాబరణం నర్సయ్య పంతులు అన్నారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ సోమవారం జేఏసీ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రం నుంచి సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం వరకు కార్ ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ చేర్యాలను డివిజన్‌గా ప్రకటించేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని, ఎన్నికల సమయంలో అధికా రంలోకి వచ్చిన నెలలో డివిజన్ ప్రకటిస్తా మని ప్రస్తుత ముఖ్య మంత్రి హామీ ఇచ్చారని, ఏడాది గడిచినా ప్రభుత్వం చేర్యాల డివిజన్ ప్రకటించ లేదన్నారు. అనంతరం సిద్దిపేట ప్రజావాణిలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఆవశ్యకతను వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. అంతకుముం దు చేర్యాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి అక్కడి నుంచి కొత్త బస్ స్టాండ్ వరకు పాదయాత్ర నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ చైర్మెన్ స్వరూప సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, దూలిమిట్ట మండల అధ్యక్షుడు మంద యాదగిరి, మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్, రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల నర్సయ్య, ఏఎంసీ మాజీ వైస్ చైర్మెన్ పుర్మ వెంకటరెడ్డి, చేర్యాల మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గురాజు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టి పల్లి సత్తిరెడ్డి, జిల్లా కవి ఎటీ సభ్యులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగి రి, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు



రూ.15 వేల రైతుబంధు ఇవ్వాల్సిందే..

-ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక
అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను కచ్చితంగా అమలు చేయాలని, రైతుబంధును రూ.15 వేలను ఇవ్వాల్సిందేనని సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇచ్చిన హామీలు వాగ్దానాలను అమలు చేయక పోగా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సోమవారం మెదక్ సిద్దిపేట జాతీయ రహదారిపై దుబ్బాక మండలం హబ్సిపూర్ వద్ద రైతులు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. సుమారు గంటపాటు ప్లకార్డులు పట్టుకుని రాస్తారోకో నిర్వహించగా ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. ఎస్ఐవీ, గంగరాజు, హరీష్, పలువురు ట్రైన్ ఎస్ఐలతో కలిసి ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డిని అక్కడి నుంచి పంపించారు. పీఏసీఎస్ చైర్మెన్ షేర్ల కైలాష్, బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు గుండెల్లి ఎల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి వెంకట నరసింహారెడ్డి , తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




రాజకీయ నాయకుల స్వార్థం కోసం రోడ్డు వేస్తున్నారు

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్



జిల్లా సమకృత కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన రైతులు పూర్తిగా వారి స్వార్థం కొరకు మమ్ములను బలిపశువులను చేస్తున్నారు అని తెలిపారు. దుద్దెడ నుంచి మల్యాల వరకు మాత్రమే 20 కి.మీ.ల రోడ్డును పూర్తి కొత్తదిగా వేస్తున్నారు. మిగతా రోడ్డు సూర్యాపేట నుంచి దుద్దెడ వరకు పాత రోడ్డును వెడల్పు చేసినారు, మల్యాల నుండి సిరిసిల్ల వరకు పాత రోడ్డును వెడల్పు చేస్తున్నారు. ఓ.ఆర్.ఆర్ కాకుండా టోల్ గేట్ నుండి సిద్దిపేట బైపాస్ రోడ్డు కూడా సిరిసిల్ల హైవేకు అనుసంధానం ఉంది. టోల్ గేట్ నుండి సిద్దిపేటకు ఇరువైపుల 100 ఫీట్ల వెడల్పుతో పలు మార్గాలు ఉన్నాయి. ఎన్ హెచ్ 365బి పైన చూపిన మార్గాలకు దేనికి అనుసంధానం చేసిన సమయం, దూరం, నష్టం తగ్గుతుందన్నారు. రైతులకు నష్టం కలుగకుండా 20 కి.మీ.ల కొత్త అలైన్మెంట్ మార్చి మరల సర్వే చేసి పైన చూపిన మార్గాలకు అనుసంధానం చేయవలసినదిగా కోరినారు. గతంలో కూడా రెండు సర్వేలను మార్పించి, వారికి అనుకూలమైన అలైన్మెంట్ తీసుకొచ్చినారు. దీనిని పూర్తిగా రద్దు చేసి ఓ.ఆర్. ఆర్ . కు బైపాస్ రోడ్డుకు అనుసంధానం చేయాలని తెలిపినారు. సిద్దిపేట మెడికల్ కాలేజ్, కేంద్రీయ విశ్వవిద్యాలయానికి, జిల్లా సబ్ జైలుకు భూములు ఇచ్చినాము. కొద్ది భూమిని అయినా మాకు ఉంచి, మా ప్రాణాలు కాపాడవలసినదిగా కోరుచున్నాము. రైతులు ఆవేదన వ్యక్తపరిచినారు. పలు గ్రామస్తులు రైతులు ఎన్సాన్పల్లి, తడ్కపల్లి, బూర్గుపల్లి, చిన్నగుండవెళ్ళి, పుల్లూరుగ్రామ రైతులు పాల్గొని ప్రజావాణిలో ఫిర్యాదు చేసి మాకు న్యాయం చేయాలని కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



నవతెలంగాణ-మర్కుక్
జగదేవపూర్ మండల పరిధిలోని ఇటిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి బ్యాచ్ 1997-1998కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం సాయంత్రం మర్కుక్‌లోని ప్రయివేటు కన్వెన్షన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పాఠశాల దశలో చేసిన చిలిపి చేష్టలు, గత స్మృతులను జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒక్కరినొక్కరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. పూర్వ విద్యార్థులు అందరు కలసి కుటుంబ సభ్యులతో ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సుష్మా, శాంతి సుధ రాణి, అనురాధ, కవిత, శైలజ, ఊర్మిళ, హేమలత, సరస్వతి, నర్సింలు, సంయొద్దీన్, బాలనర్సయ్య, కుంట సత్తయ్య, ఇటిక్యాల సత్తయ్య, గణేష్, శ్రీను, బాలస్వామి, సుభాష్, కిష్టయ్య, బాలకిషన్,కొండల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రాజేంద్రారెడ్డి, కేశవరెడ్డి, హనుమంతరెడ్డి, బ్రహ్మాచారీ, శ్రీకాంతరెడ్డి , కనకయ్య తదితరులున్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్
ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి పర్యటించారు. సీఎం రేవంత్ రెడ్డి రైతు, ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారం ను కార్యకర్తలు తిప్పి కొట్టాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల విద్యుత్తు, రూ 500 గ్యాస్ ప్రజలకు అందుతున్నాయి. రైతు రుణమాఫీ దేశ చరిత్ర సృష్టించిందని ఆయన గుర్తు చేశారు. త్వరలోనే రైతు భరోసా పంపిణీ చేస్తామని ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. నాయకులు కార్యకర్తలు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, మజీద్ కమిటీ చైర్మెన్ మతిన్, కౌన్సిలర్ షాహిన సమీర్, నాచారం డైరెక్టర్ నంగునూరు సత్యానారాయణ, ఉన్నారు.

కళాశాలలో ఉద్యోగ అవకాశాలపై అవగాహన

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉద్యోగ అవకాశాలపై పరస్పర అవగాహన చేసుకున్నట్లు అధికారి డాక్టర్ శోభారాణి తెలిపారు. సోమవారం కళాశాలలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం సమక్షంలో మేజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ మధ్య ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయు)ను కుదుర్చుకోవడం జరిగింద న్నారు. మేజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారు నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్ సంస్థ ద్వారా కళాశాలలోని ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఎంప్లాయ్మెంట్ ఎబిలిటీ స్కిల్స్ ,సాఫ్ట్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, కెరీర్ టాక్, సర్టిఫికెట్ కోర్సులలో శిక్షణ ఇచ్చి కళాశాల ప్రాంగణ నియామకాలు చేపట్టడం జరిగింద న్నారు. ఈ స్కిల్స్ ద్వారా కళాశాల విద్యార్థినులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని మేజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ట్రైనర్ కుమారి రోహిణి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కమలా క్రిస్టియాన, శ్రీలత, ఐక్యూఏసి కోఆర్డినేటర్ ఎంఎం లక్ష్మి, అకాడమీ కోఆర్డి నేటర్ డాక్టర్ పి జయరాజ్ ,సూపరింటెంట్ రమేష్, సీనియ ర్ అసిస్టెంట్ శ్రీధర్, టిఎస్కేసి మెంటర్ సందీప్‌లు పాల్గొన్నారు.

గజ్వేల్ కాంగ్రెస్ నాయకుల అవినీతిని బయట పెడతా..

- త్వరలో రైతులతో కేసీఆర్ ర్యాలీ.
- బీఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్
గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు గురిచేసి అధికారులతో కుమ్మక్కై అవినీతికి అడ్రస్‌గా మారిందని బీఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. సోమవారం విలేకరులతో మాటాడుతూ ఏడాది కాలంలోనే గజ్వేల్‌లో కాంగ్రెస్ నాయ కులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆపైగా అధికారులకు బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకుల అవినీతి చిట్టా బయట పెడతానని పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో త్వరలోనే రైతులతో భారీ ర్యాలీని కేసీఆర్ నాయకత్వంలో నిర్వహిస్తామన్నారు. రైతులకు చెల్లించవలసిన రైతు భరోసాను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ జక్కియోద్దీన్, కౌన్సిలర్ లు లక్ష్మీ కిషన్ రెడ్డి, బొగ్గుల చందు, అత్తిలి శ్రీనివాస్, శ్యామల మల్లేశం, మర్యంటి కనకయ్య, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-సిద్దిపేట : నర్సాపూర్ సబ్ స్టేషన్ 33/11లో మరమ్మత్తుల కారణంగా మంగళవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్ ఏడీఈ సుధాకర్ రెడ్డి తెలిపారు. సోమవారం అయన మాట్లాడుతూ హనుమాన్ నగర్, శంకర్ నగర్, నర్సాపూర్ గ్రామం, వ్యవసాయం, నర్సాపూర్ ఎక్స్ రోడ్, వాసవి నగర్, గుండ్ల చెరువు, డబుల్ బెడ్ రూమ్, హరిహర నివాసం, కరీంనగర్ రోడ్డు, అయ్యప్ప దేవాలయం, వడ్డెర కాలనీ, సుదా కాలనీ, లింగారెడ్డిపల్లి ఎక్స్ రోడ్, ఆర్టీఏ కార్యాలయం, మార్కెట్ యార్డు, సంజీత్ పురా, పటేల్ పురా, సుభాష్ రోడ్, సంజీవయ్య నగర్, బోయిగల్లి, అంబేద్కర్ నగర్, దోభిగల్లి, పారిపల్లి వీధి, పెద్ద తోట, లాల్ కమాన్, నెహ్రూ పార్క్, వి వి నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు, పరిశ్రమల వారు, రైతులు తమకు సహకరించాలని కోరారు.

మహిళలు అక్షరాస్యతతోనే వేధింపులు తగ్గించవచ్చు

- చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి
- లీగల్ సర్వీసెస్ అథారిటీ జిల్లా సెక్రెటరీ స్వాతి రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్
మహిళలు మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, మహిళలు అక్షరాస్యతతోనే వేధింపులు తగ్గించవచ్చని, మహిళలకు ఎలాంటి సమస్య ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ స్వాతి రెడ్డి అన్నారు. సోమవారం నారాయణరావుపేట మండల పరిధిలోని బంజేరుపల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనిచేసే చోట అనేకమంది లైంగిక వేధింపులను ఎదుర్కొంటున్నారని, వాటిపై ధైర్యంగా పోరాడాలని సూచించారు. ఆడవారికి ఎవరు ఇబ్బందులు కలిగించిన పుట్టినిల్లు అయినా, మెట్టినిల్లు అయినా, గృహహింస ఎక్కడ జరిగిన కేసు వేయవచ్చని, అది క్రిమినల్ కేసుగా నమోదు అవుతుందని అన్నారు. ఎవరికైనా సమస్య ఉంటే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయాలని, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆశ్రయించాలని సూచించారు. 15100 నెంబర్ కు ఫోన్ చేసి కావాల్సిన న్యాయ సలహాలు సూచనలు పొందవచ్చు అన్నారు. ఆడవారికి పూర్తిగా ఆ సేవలు ఉచితమని, వేరే వాళ్లకు మాత్రం నిబంధనలు పాటిస్తూ సలహాలు అందిస్తామన్నారు. మహిళలు తమ హక్కుల కోసం పోరాడితేనే తమ వంతుగా తాము సహాయం అందిస్తామని సూచించారు. సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను మాట్లాడుతూ మహిళలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు వచ్చి సమాచారం ఇవ్వాలని, అన్నివేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీను, ఎస్ఐ అపూర్వ రెడ్డి, ఎంపీడీవో శ్రీరాములు, ఎంపీవో శ్రీనివాసరావు, రూరల్ పోలీస్ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ



నవతెలంగాణ-సిద్దిపేట
పేద విద్యార్థులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, విద్యార్థులకు మిస్ చార్జీలను భారీగా పెంచిందని కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎస్ఎంఎస్ హాస్టల్, ఎస్సీ, ఎస్టీ బాయ్స్, గర్ల్స్ హాస్టల్‌లో ఆర్వో ప్లాంటును హరికృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకొనే హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించడం తమ ప్రభుత్వ లక్ష్యమని, గత ప్రభుత్వం పేద విద్యార్థులు చదువుకొనే హాస్టళ్లను పట్టించు కోలేదని, తమ ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం డైట్ చార్జీలు పెంచిందని, కాస్మోటిక్ చార్జీలు పెంచిందని తెలిపారు. పేద విద్యార్థుల భవిష్యత్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, సీనియర్ నాయకులు కాలీముద్దీన్, జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బుచ్చి రెడ్డి, పూజల గోపి కృష్ణ, కౌన్సిలర్ సాకి ఆనంద్, రియాజుద్దీన్, ఉపాధ్యక్షుడు మంద పాండు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పట శంకర్, గాయసూద్దీన్, చెంది శ్రీనివాస్, సదాశివ్ రెడ్డి, అజమాత్, వనజ, సంతోషి, చోట అజమాత్, జనార్దన్ రెడ్డి, నవీన్, హాస్టల్ వార్డెన్‌లు రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

- మున్సిపల్ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్
ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని గజ్వేల్ జీఎంఆర్ కళాశాల కరస్పాండెడ్, గజ్వేల్ మున్సిపల్ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్ ఎంపీహెచ్ఎస్ బంగ్లా వెంకటాపూర్ పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీష్ సంబంధించిన సబ్జెక్టును ఆయన వివరించారు. రానున్న పరీక్షల్లో విద్యార్థులు తీసుకోవలసిన మెలకువలను పరీక్ష విధానాన్ని , గ్రామ తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఇంగ్లీష్, హిందీ పోస్టులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ ఆధ్వర్యంలో గోపాల్ రెడ్డికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తాళ్ల నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, బ్యాంకు మేనేజర్ వెంకటేష్



నవతెలంగాణ-మిరుదొడ్డి
బ్యాంకు సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, డీసీసీబీ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, ఏపీఎం డాకయ్యలు అన్నారు. సోమవారం అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని డీసీసీబీలో మహిళా సమైక్య సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం డీసీసీబీ క్యాలెండర్, డైరీని వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థిక అభివృద్ధికి బ్యాంకు రుణాలు ఎంతో అండగా ఉంటుందని దీమా వ్యక్తం చేశారు. మహిళలు బ్యాంకు రుణాలు తీసుకొని ఆర్థిక అభివృద్ధి చెందుతారని సూచించారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలోని మహిళల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకు రుణాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. రైతులకు పంట రుణాలతో పాటు మహిళలకు మహిళ రుణాలు వంటివి ఈ బ్యాంకు ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు సిద్ధిరాములు, దేవదాస్, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ నర్సింలు, భగవాన్ రెడ్డి, వివోఏలు కవిత, భూపాల్, శోభ , నసిరోధిన్,జ్యోతి, సిద్ధి రాములు తదితరులు పాల్గొన్నారు

మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-నంగునూరు
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతు భరోసా డబ్బులు పెంచుతామన్న రేవంత్ సర్కార్ మాట తప్పిందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనగోని లింగంగౌడ్ ఆరోపించారు. సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో బస్టాండ్ వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. వీరికి బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు సంపూర్ణ మద్దతు ప్రకటించి ధర్నా లో పాల్గొన్నారు. రైతు భరోసా రూ.15 వేలు ఇవ్వాలని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏఈఓ చైతన్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, సొసైటి చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు బద్దిపడగ కిష్టారెడ్డి, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు గోవిందారం రవి, తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని కాంగ్రెస్ దుబ్బాక నియోజక వర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని గుడికందుల గ్రామంలో రూ.25 లక్షల సీసీ రోడ్డును టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు. అంతకు ముందు రాంపూర్ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో అకస్మాత్తుగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి, సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థులు నీటి సమస్య ప్రహరీగోడ, డ్రైనేజీ పలు సమస్యలు గురించి తెలిపారని అన్నారు. రేపటి లోగా నీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ దృష్టికి తీసికెళ్ళి తొందరలోనే మిగతా సమస్యలకు పరి ష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ పైపు లీకేజీ.. వృధాగా నీరు

- 'నవతెలంగాణ కథనానికి స్పందన'



నవతెలంగాణ -రాయపోల్

రాయపోల్ మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలోని వినాయక గుడి దగ్గర ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పైపు లీకేజీ అవుతూ నీరు వృధాగా పోతున్న విషయాన్ని నవతెలంగాణ వెలుగులోకి తీసుకొచ్చింది. 'వాటర్ ట్యాంట్ పైప్ లీజేపి వృధాగా నీరు' అనే శీర్షికన సోమవారం వార్త ప్రచురితమైంది. దీంతో వెంటనే స్పందించిన రాయపోల్ ఎంపీడీవో బాలయ్య ఎస్సీ కాలనీలోని వాటర్ ట్యాంక్ పరిశీలించి మరమ్మతులు చేయించారు. పైపు లీకేజీ కాకుండా చేసి వాటర్ ట్యాంక్ లోపల శుభ్రం చేసి పరిసరాలు పరిశుభ్రంగా చేపించారు. ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

స్పందన

కరాటేలో సత్తా చాటిన కోహెడ విద్యార్థులు



నవతెలంగాణ-కోహెడ

రాజీవ్‌గాంధీ మెమోరియల్ నేషనల్ ఓపెన్ కరాటే చాంపీయన్‌షిప్ పోటీలలో మండల కేంద్రానికి చెందిన పోరెడ్డి నవదీప్, గొరిట్యాల వెంకటేష్, ఆకుబత్తిని శ్రీనిధి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్లు దేవులపల్లి శ్రీనివాస్, దేవులపల్లి రజిత మాట్లాడుతూ వరంగల్ జిల్లా పర్కల్‌లో ఆదివారం జరిగిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపీయన్‌షిప్ స్టేడియంలో సత్తా చాటారన్నారు. రానున్న రోజులలో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నాచారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఈఓ బదిలీ



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని నాచారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఈవోగా పీ.విశ్వనాథ శర్మ అదనపు బాధ్యతలు చేపట్టారు. వీరు సిద్దిపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో విధులు నిర్వహిస్తున్నారు. గతంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఈవోగా పని చేసిన అన్నపూర్ణ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వుల మేరకు బదిలీపై చిక్కుడపల్లి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్ని రోజులు స్వామివారికి సేవలందించినందుకు నాచారం పరిసర గ్రామ ప్రజలకు భక్తులకు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అదనపు ఈఓ విశ్వనాథ శర్మ మాట్లాడుతూ స్వామి వారికి సేవలు అందించడం తన అదృష్టంగా భావిస్తున్నామని, ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ-రాయపోల్

రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతంను సోమవారం హైదరాబాద్ కార్పొరేషన్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని కాంగ్రెస్ రాయపోల్ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసి ఎస్సీలను ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కృషి చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జాల దుర్గప్రసాద్, రెడ్డబోయిన గోపాల్, ఎల్క నాగులు తదితరులు పాల్గొన్నారు.

జేసీబీని తగల బెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు



నవతెలంగాణ- జగదేవపూర్

జగదేవపూర్ మండలం పరిధిలోని మునిగడప గ్రామానికి చెందిన మరాటి బాలస్వామి చెందిన జెసిబి గుర్తు తెలియని దుండగులు నిప్పు ఆదివారం రాత్రి సమయంలో నిప్పు పెట్టారు. కుటుంబ సభ్యులందరూ వాళ్ళ బాబాయ్ చనిపోతే కొమరవెల్లి మల్లన్న సన్నిధికి నిద్ర చేయడానికి వెళ్లారు అదే అదునుగా చూసి గుర్తుతెలియని వాళ్లు జెసిబికి నిప్పంటించారు.మంటల్లో జేసీబీ పూర్తిగా దగ్ధమైందని యజమాని తెలిపారు.

మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కొండపాక

మోడల్ స్కూల్లో ఆరో తరగతి ప్రవేశం కోరు వారు దరఖాస్తు చేసుకోవాలని కొండపాక మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ యజ్ఞశ్రీ తెలిపారు. ఆరో తరగతి ప్రవేశంతో పాటు పాఠశాలలో ఖాళీగా ఉన్న ఏడు నుంచి పదో తరగతు లాల్లో ని సీట్లకు కూడా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మండల స్థాయి విద్య, సాంస్కృతిక సంబరాలు



నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బర్ పేట భూంపల్లి మండల స్థాయి విద్య-సాంస్కృతిక సంబరాల్లో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యకలాపాలలో కూడా పాల్గొని మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. విద్యార్థులు క్రీడలు, సంగీతం మొదలెన రంగాలలో మంచి ప్రావీణ్యాన్ని సంపాదించాలని తెలిపారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. పోతారెడ్డి పేట గ్రామంలో ఇటీవల సిఎస్ఆర్ ఫండింగ్ ద్వారా రూ.15 లక్షలతో కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. క్రీడా రంగానికి సంబంధించిన స్పోర్ట్స్ కిట్స్ ను చెరుకు ముత్తం రెడ్డి కిసాన్ సేవా సమితి నుండి అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీలు మంద చంద్రసాగర్, అబ్బుల ఉమారాణి బాలా గౌడ్, పాతూరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ఉద్యాన ఉత్సవ్‌కు తరలి వెళ్లిన జగదేవపూర్ రైతులు



నవతెలంగాణ-జగదేవపూర్

రాష్ట్రపతి నిలయం, బొల్లారం, సికింద్రాబాద్ నందు ఈ నెల 02 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు జరగుచున్న ఉద్యాన ఉత్సవ్ కార్యక్రమం ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు మండలం నుండి సోమవారం నాడు 30 మంది ఉద్యాన మరియు ఇతర రైతులు తరలి వెళ్లినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. తరలి వెళ్లిన వారిలో అయా గ్రామాల రైతులు తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-కొండపాక

కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఆదివారం సాయంత్రం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని ఉషోదయ విద్యాలయంలో 2011 -12వ సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు 12 సంవత్సరాల అనంతరం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయ బృందంతోపాటు పాఠశాల యాజమాన్యాన్ని ఆహ్వానించి సన్మానించారు. ఉపాధ్యాయులతో మరియు తోటి విద్యార్థులతో పాఠశాలలో చిన్ననాటి అనుభూతులను పంచుకుంటూ విద్యార్థులు ఆనందంగా గడిపారు కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య బృందం అనురాధ ,యాదగిరి ఆంజనేయులు ఉపాధ్యాయులు ఎండి పాషా ,గణేష్ ,శ్రీనివాస్, శేఖర్ విద్యార్థులు లక్ష్మణ్, రాజు నరేష్ షోయాబ్,శృతి , రేఖ పాల్గొన్నారు

మున్సిపల్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలి

- కనీస వేతనం రూ.26 వేలివ్వాలి: చొప్పరి రవి



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

జిల్లాలోని మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలిని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టరేట్ ఏవో రెహమాన్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులకు పిఆర్సిలలో నిర్ణయించిన మినిమమ్ బేసిక్-పేని కనీస వేతనంగా చెల్లిస్తున్న అనవాయితీ ఉంది. కానీ గత ప్రభుత్వం జీవో నెం. 60 ప్రకటించినప్పటికీ జీఓలో పేర్కొన్న కేటగిరీల వారీ వేతనాలను మున్సిపల్ కార్మికులకు చెల్లించలేదు. దీంతో 11వ పిఆర్సి నిర్ణయించిన మినిమమ్ బేసిక్ రూ.19,000/-లు, రూ.22,900/-లు, రూ.31,040/- లను కేటగిరీల వారి వేతనాలు మున్సిపల్ కార్మికులకు అమలు కాలేదు, పని భారాన్ని తగ్గించాలి. కార్మికులను పర్మినెంట్ చేసి జీతాలు పెంచకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు గుర్రం నరసింహులు, దొబ్బట రాజయ్య, వినోద, నరసింహులు,సిద్ధులు, యాదయ్య, బాలయ్య, రాజు, రవి, విమల, విజయ, కవిత, నరసవ్వ, బాలవ్వ, తదితరులు పాల్గొన్నారు.

పంట మార్పిడితో భూసారం పెరిగి అధిక దిగుబడులు

- ఏరువాక శాస్త్రవేత్తలు శ్రీదేవి, విజయ్



నవతెలంగాణ-దౌల్తాబాద్

రైతులు ప్రతి ఏడాది ఒకే రకమైన పంటలు సాగు చేయకుండా పంట మార్పిడి చేయడం వల్ల భూసారం పెరిగి అధిక దిగుబడి సాధించవచ్చుని ఏరువాక శాస్త్రవేత్తలు శ్రీదేవి, విజయ్‌లు అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలంలోని గాజులపల్లి, లింగరాజు పల్లి, తిరుమలాపూర్ గ్రామాలలో మొక్కజొన్న, మిరప, శనగ, పొద్దుతిరుగుడు, వేరుశనగ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణ పరిస్థితులలో మొక్కజొన్న పంటలో ఆకుమాడు తెగులు, బ్యాక్టీరియా కాండం కుళ్ళు తెగులను గమనించడం జరిగిందన్నారు. నివారణకు ప్రొపి కొనజోల్ ఒక మి.లీ. లీటర్ నీటిని కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. బ్యాక్టీరియా కాండం కుళ్ల తెగులు నివారణకు బ్లీచింగ్ పౌడర్ నాలుగు గ్రా. లీటర్ నీటిలో కలిపి మొక్కల అడుగుభాగం తడిసేలా పోయాలన్నారు. మిరప పంటలో ఆకుమచ్చ తెగుళ్ళ నివారణకు కార్బెండేజిం ఒక గ్రా. ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. గత కొన్ని రోజులుగా సిద్దిపేట జిల్లాలో పెంకు పురుగు పొద్దు తిరుగుడు పంటను నష్టం చేస్తుందని, దాని నివారణ కోసం థయోమిథాక్సమ్, లాంబ్డా సైహలోత్రిన్ అనే మందును ఎకరాకు 80 మి.లీ. కలిపి పూత రాకముందే పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తల బృందం రమాదేవి, పల్లవి, ఉమాదేవి, దౌల్తాబాద్ ఏవో సాయికిరణ్, ఏఈవోలు సంతోష్ కుమార్, సునంద పాల్గొన్నారు.

చక్కని నడవడికతో ఆదర్శవంత జీవితం



నవతెలంగాణ -దుబ్బాక

సమాజంలో ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపేందుకు చిన్ననాటి నుండే చక్కని నడవడికను అలవర్చుకోవాలని సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకునేందుకు కృషి చేయాలన్నారు.సోమవారం దుబ్బాకలోని సరస్వతి గ్లోబల్ స్కూల్ లో నిర్వహించిన "విద్యార్థి వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవడం ఎలా" ? అన్న కార్యక్రమానికి సామాజిక సమరసత వేదిక మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు రుక్మిణీ తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు.త్వరలో జరగబోవు పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించాలని.. అందుకు కావలసిన మెలకువలను ఉపాధ్యాయులను అడిగి అవగాహన పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ జే.ప్రభుదాస్, టీపీయూఎస్ జిల్లా అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, టీఆర్ఎంఎ దుబ్బాక మండల అధ్యక్షులు రవి,సామాజిక సమరసత వేదిక జిల్లా కన్వీనర్ మాలె రమేష్,పాఠశాల హెచ్ఎం వెంకట్ రెడ్డి,బాలు,శ్రీకాంత్, భాను పలువురు పాల్గొన్నారు.

ఎకరాకు రూ.12 వేల రైతు భరోసా



నవతెలంగాణ -నంగునూరు

రైతులకు పెట్టుబడి సహాయం కింద గత ప్రభుత్వం ఎకరానికి రూ.10 వేలు ఇస్తే కాంగ్రెస్ సర్కార్ ఎకరానికి రూ.12 వేలు చెల్లించబోతుందని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ అన్నారు. సోమవారం నంగునూరు మండల కేంద్రంలో మాజీ నంగునూరు మండలాధ్యక్షుడు ఎం.డి. ఇమ్రాన్‌తో కలిసి విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కాంగ్రెస్ నిలబెట్టుకుందని పేర్కొన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం రూ.7 లక్షల కోట్ల అప్పులతో ఉన్న సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, అయినా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే విషయంలో ఎక్కడ వెనుకడుగు వేయడం లేదని తెలిపారు. అలాగే.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ సమావేశంలో బడె అశోక్, నవీన్, నగేశ్, గోపి పాల్గొన్నారు.

రైతులు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- వ్యవసాయ పరిశోధన స్థానం, తోర్నాల ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు



నవతెలంగాణ- తొగుట

పంటలను పరిశీలించి రైతులు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ పరిశోధ న స్థానం, తోర్నాల ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తల బృందం డా. ఎస్. శ్రీదేవి, ప్రధాన శాస్త్రవేత్త, శ్రీ. జె. విజయ్, డా. రమాదేవి, డా. పల్లవి, డా. ఉమారాణి సూచించారు. సోమవారం మండలంలోని గోవర్ధన గిరి, కాన్గల్ మొక్కజొన్న, మిరప, శనగ, పొద్దుతిరు గుడు, వేరుశనగ పంటలను పరిశీలించారు. ప్రస్తు తం వాతావరణ పరిస్థితులలో మొక్కజొన్న లో ఆకుమాడు తెగులు, బ్యాక్టీరియా కాండం కుళ్ళు తెగులు గమనించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకుమాడు తెగులు నివారణకు ప్రోపికోనజోల్ 1 మీ.లి ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. బ్యాక్టీరియా కాండం కుళ్ళు తెగులు నివారణకు బ్లీచింగ్ పౌడర్ 4 గ్రా. లీటరు నీటికి కలిపి మొక్కల అడుగు భాగం తడి సెల పోయాలని తెలిపారు. మిరపలో ఆకుమచ్చ తెగులు నివారణకు కార్బెండేజిం 1 గ్రా. ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన అన్నారు. శనగ పంటలో ఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా ఒక లీటరు నీటిలో కలిపి మొక్క కింది భాగం తడిసెల పోయలని చెప్పారు. వేరుశనగ లో మొదలు కుళ్ళు నివారణకు మాన్ కోజెబ్ 2 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవ సాయ అధికారి మోహన్, వ్యవసాయ విస్తరణ అధికారి దేవేందర్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఒత్తిడి జయించి ఏకాగ్రతతో చదవాలి

- ఇంటర్ బోర్డు హార్ట్ ఫుల్ నెస్ ప్రతినిధి నగేష్



నవతెలంగాణ- దౌల్తాబాద్

విద్యార్థులు పరీక్షలు దగ్గర పడుతున్నాయని అనవసర ఒత్తిడికి గురికాకుండా ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఇంటర్ బోర్డు హార్ట్ ఫుల్ నెస్ ప్రతినిధి నగేష్ , దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మధు శ్రీవాత్సవ అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ టెలి మానస్ లో భాగంగా హార్ట్ ఫుల్ నెస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షల సమయంలో సమయ పాలన, లక్ష్య మార్గం, జీవితం పై స్పష్టత అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పిం చడం జరిగిందన్నారు. మానసిక ఒత్తిడిని తట్టు కొని లక్ష సాధనను సాధించేందుకు కష్టపడుతూ కాకుండా ఇష్టంతో చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్ సంపత్ కుమార్, అధ్యాపకులు రాజు, శివ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, దయానంద్ విద్యార్థులు పాల్గొన్నారు.

కిచెన్ షెడ్‌ను ప్రారంభించిన ఎంఈఓ



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో సోమవారం కిచెన్ షెడ్‌ను మండల విద్యాశాఖాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి ప్రారంభించారు. బెస్ట్ రన్నర్స్ అసోసియేషన్ వారి సహాయ సహకారాలతో అసంపూర్తిగా ఉన్నటువంటి కిచెన్ షెడ్ ను పూర్తి చేసుకున్నారు. సభాధ్యక్షులు, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ పయ్యావుల జయపాల్ యాదవ్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్నటువంటి మౌలిక వసతులను అమెరికాలో ఉన్నటువంటి బెస్ట్ రన్నర్స్ అసోసియేషన్ వారిని వాట్సాప్ కాల్, వీడియోల ద్వారా రిక్వెస్ట్ చేశామని తెలిపారు. వెంటనే బెస్ట్ రన్నర్స్ వాళ్ళు సహకరించారన్నారు.దీంతో పాటు పాఠశాలకు 55 ఇంచుల టీవీని కూడా బహుకరించారు. బెస్ట్ రన్నర్స్ అసోసియేషన్ వారిని ఎంఈఓ తాము సన్మానించడం జరిగిందని పేర్కొన్నారు. బెస్ట్ రన్నర్స్ అసోసియేషన్ ప్రతినిధి సాయి శంకర్, చైర్ పర్సన్ కర్ణ కంటి సరిత, ఉపాధ్యాయురాలు కవిత, మాజీ సర్పంచ్ వీరయ్య గౌడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, పద్మావతి పాల్గొన్నారు.

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

- తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులతో అవగాహన
- ట్రాఫిక్ సీఐ మురళి



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి అన్నారు. సోమవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా వాహనాదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. ఇంట్లో ఇంటి యజమాని రోడ్డు ప్రమాదంలో జరగదానిది ఏదైనా జరిగితే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే అవకాశం ఉంటుందన్నారు.మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. అతివేగము రాంగ్ రూట్లో వాహనాలు నడపవద్దని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక సారధి బృందం సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య, హరిప్రసాద్, బిక్షపతి, ప్రకాష్, శైలజ, రోడ్డు ప్రమాదాలపై తీసుకోవలసిన జాగ్రత్త గురించి పాటల రూపంలో వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ ఆటో డ్రైవర్లు, ప్రయాణికులు, ప్రజలు, గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

- 25 మందికి రూ.26500 జరిమానా
- ఓ వ్యక్తికి 2 రోజులు జైలు శిక్ష
- గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి అన్నారు. సోమవారం మద్యం సేవించి వాహనాలు నడిపిన 25 మందికి జరిమానా, ఓ వ్యక్తి కి 2 రోజులు జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మురళి మాట్లాడుతూ గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 25 మందికి,రూ.26వేలు500 జరిమానా, ఓ వ్యక్తికి 2 రోజుల జైలుశిక్ష విధించామన్నారు. సిబ్బందితో గత కొన్ని రోజుల గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతాలలో వాహనాలు తనిఖీ నిర్వహించమన్నారు. 25మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా బ్రీత్ ఎనలైజర్ తో నిర్ధారణ చేశామ న్నారు. గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి జరిమాన విధించారు. మరో వ్యక్తి కి జైలు శిక్ష విధించారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల్ని రెగ్యులర్ చేయాలి:ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ- సిద్దిపేటకలెక్టరేట్

సమగ్ర శిక్ష ఉద్యోగులు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలిలి ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆముదాల రంజిత్ రెడ్డి, దాసరి ప్రశాంత్ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. సోమవారం సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పట్ల ధర్నా చేస్తున్న సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వం వారికి మద్దతు తెలుపుతూ మాట్లాడారు. సమగ్ర శిక్ష ఉద్యోగులతో వెట్టి చాకిరి చేస్తున్నారన్నారు. కనీస వేతనం కూడా లేని పరిస్థితి లేదన్నారు. 20 ఏళ్లుగా పని చేస్తున్న ఉద్యోగుల్ని రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం ఇవ్వాలని, విద్యా శాఖలో విలీనం చేసి పే స్కేల్ వర్తింప చేయాలని డిమాండ్ చేస్తు చేపట్టిన ఉద్యోగుల పోరాటానికి ఎస్ఎఫ్ఐ మద్దతుగా ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు అనేకం ఉన్నాయన్నారు. కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చాక ఉద్యోగులపై ఎస్మా ప్రయోగిస్తామంటూ బెదిరింపులకు పాల్పడడం దుర్మార్గమైన చర్య అన్నారు. వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేసి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా నాయకులు తాడూరి భరత్ కుమార్ కోనేరు ప్రవీణ్ కుమార్ సిద్దిపేట పట్టణ కార్యదర్శి బత్తుల అభిషేక్ భాను, కార్తీక్, ప్రవీణ్ అజయ్ పండు వరుణ్ ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-కోహెడ

ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు తిప్పారపు నాగరాజు, మండల నాయకులు అన్నారు. సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేఖకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు పంటలకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి రూ.12 వేలు ఇస్తున్నట్లు మాట మార్చారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్, మాజీ జడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు తోట ఆంజనేయులు, సూతరి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

నిషేధించిన చైనా మాంజా స్వాధీనం

- 3 కేజీల చైనా మాంజా బండల్స్
- సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ప్రభుత్వం నిషేధించిన మాంజాలు క్రయవిక్రయాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామనిసిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు అన్నారు. సోమవారం గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహమ్మద్ గౌస్ తన కిరాణా షాప్ లో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్‌లో రహస్యంగా చైనా మంజాలు అమ్ముతున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేసి 3 కేజీల చైనా మాంజా బండల్స్, స్వాధీనం చేసుకున్నమన్నారు. అనంతరం గజ్వేల్ పోలీసులకు అప్పగించామన్నారు. ఈ మంజలవల్ల రోడ్లపై మోటార్ సైకిల్ తో వెళ్లే వారికి అది చూడకుండా మెడకు కాళ్లకు తట్టుకొని చనిపోయిన సంఘటనలు కూడా జరిగాయన్నారు. ఏవరైన చైనా మాంజా విక్రయిస్తున్న, కలిగి ఉన్న, సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్:

ప్రభుత్వం నిషేధించిన రూ.119700 విలువ చేసే 267 మాంజా బండల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి పారుపల్లి వీధిలో బాలాజీ బుక్ డిపోను నడిపే పెద్ది మురళి పాత ఇంట్లో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను రహస్యంగా అమ్ముతున్నాడన్న నమ్మదగిన సమాచారంతో సిబ్బందితో కలిసి వెళ్లి తనిఖీలు చేశారు. 267 చైనా మాంజా బండల్స్ ను స్వాధీనం చేసుకుని సిద్దిపేట టూ టౌన్ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. ఏవరైన చైనా మాంజా విక్రయించినా నిల్వ కలిగి ఉన్నా సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు..

రైతులకు ఇచ్చిన మాట ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

- రైతు భరోసా పై మాట తప్పిన రేవంత్ కు భంగపాటు తప్పదు.
- గుర్రాలగొంది గ్రామంలో రేవంత్ రెడ్డి సర్కార్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

రైతు భరోసా ఏడాదికి ఎకరానికి రూ.15 వేలు ఇస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చాక రూ.12 వేలు మాత్రమే ఇస్తానన్న రేవంత్‌రెడ్డికి రైతుల నుండి భంగపాటు తప్పదని గుర్రాలగొంది గ్రామ రైతులు హెచ్చరించారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నారాయణరావుపేట మండల పరిధిలోని గుర్రాల గొంది గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు కోనయ్య గారి ఎల్లయ్య, మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు శాతరాజు పల్లి ఆంజనేయులు ల ఆధ్వర్యంలో గ్రామ రైతులు సిద్దిపేట సిరిసిల్ల రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇప్పటికే ఒక్క పంటకు డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్, ఇప్పుడు సంవత్సరానికి రూ.12 వేలు రైతు భరోసా ఇస్తానని మోసం చేశారన్నారు. రైతులను మోసం చేసిన ప్రభుత్వం ఎప్పటికీ నిలవదని రైతులే త్వరలో బుద్ధి చెప్తారని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలు హామీలు నెరవేర్చాలని బిఆర్ఎస్ నాయకులు ప్రజల పక్షాన రైతులు పక్షాన ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం సరికాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఒగ్గు బాలకృష్ణ, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి హరీష్, మహిళా నాయకులు పద్మ, నాయకులు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

